
నూతన సంవత్సర శుభాకాంక్షలు
కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, ప్రజా సేవకులు,
మా డైనమిక్ శాసనసభ్యులు
డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గారికి
నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, నియోజకవర్గ ప్రజలకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
పోతిరెడ్డి తిరుపతిరెడ్డి
టి.డి.పి. సీనియర్ నాయకులు,
కనిగిరి నియోజకవర్గం, రియల్ ఎస్టేట్
పోతిరెడ్డి
హర్షవర్ధన్ రెడ్డి


అభివృద్ధి ప్రధాత, కందుకూరు శాసనసభ్యులు
శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు గారికి
నాయకులకు, కార్యకర్తలకు, మిత్రులకు, మండల ప్రజలకు
నూతన సంవత్సర & సంక్రాంతి శుభాకాంక్షలు
2025
రాచగర్ల సుబ్బారావు
ఉలవపాడు మండల
తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు
రాచగర్ల శివకుమార్
ఉలవపాడు తెలుగుదేశం పార్టీ
యూనిట్ ఇన్‌ఛార్జి


నూతన సంవత్సర & సంక్రాంతి శుభాకాంక్షలు
2025
అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, బెల్లంకొండ వారిపాలెం గ్రామ
పంచాయితీ ప్రజలకు, మా హృదయపూర్వక
నూతన సంవత్సర & సంక్రాంతి శుభాకాంక్షలు
పోశం సుమలత శ్రీకాంత్ రెడ్డి
బెల్లంకొండవారిపాలెం గ్రామ సర్పంచ్
తాళ్ళూరు మండలం


సంతనూతలపాడు నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, రైతు బాంధవులు,
2025
డైనమిక్ లీడర్, సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు
శ్రీ బి.యన్. విజయ్ కుమార్ గారికి,
నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
సంతనూతలపాడు నియోజకవర్గ ప్రజలకు
నూతన సంవత్సర
మరియు
సంక్రాంతి
శుభాకాంక్షలు
మద్దినేని హరిబాబు
తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు
సంతనూతలపాడు
చెరుకూరి శ్రీనివాసరావు
డి.సి. ఉపాధ్యక్షులు, సంతనూతలపాడు
తెలుగుదేశం పార్టీ నాయకులు
శ్రీ బి.ఎన్. విజయ్‌కుమార్ గారు
శాసనసభ్యులు, సంతనూతలపాడు

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన శివ రామకృష్ణ



రేపల్లే, మేజర్‌న్యూస్:తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు విదేశాల్లో ఉంటోన్న తెలుగువారందరికీ నల్లూరు పాలెం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ నాయకులు వీరవల్లి శివ రామకృష్ణ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025వ సంవత్సరం మన జీవితాల్లో కొత్త స్ఫూర్తిని, లక్ష్యాలు, విజయాలను తీసుకురావాలని. కొత్త సంవత్సరం అందరికీ అద్భుతంగా ఉండాలని కోరారు. ఆశలు, ఆనందం, విజయాలతో కొత్త ఏడాది నిండిపోవాలని తెలిపారు. 2024వ సంవత్సరం కలిగించిన బాధలు, కష్టాలు, నష్టాలు అన్నిటినీ ఈ కొత్త సంవత్సరంలో అధిగమించి ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలను, ఆయురారోగ్యాలను, ఐశ్వర్యాలను, విజయాలను అందుకోవాలని హృదయ పూర్వకంగా కోరుకుంటున్నానని తెలిపారు.

## పెన్షన్‌లు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు ప్రకారం వృద్ధాప్యం పెన్షన్ పొందుతూ భర్త చనిపోతే వెంటనే భార్యకు వితంతు పెన్షన్, అలాగే డయాలసిస్ బాధపడుతున్న వారికి 10000 పెన్షన్ అందిస్తున్నారు. అందులో భాగంగా స్థానిక గ్రామపంచాయతీలో కొత్తగా వితంతు పెన్షన్లు రెండు, డయాలసిస్ పెన్షన్ లు రెండు మంజూరు అయ్యాయి. మంగళవారం స్థానిక టిడిపి నాయకులు పెన్షన్ దారులు ఇళ్ళకు వెళ్లి మంజూరు అయిన నగదును వారికి అందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులు ఎం ఆర్ కే మూర్తి, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, విస్సం శెట్టి శ్రీనివాసరావు, గొడవర్తి ఆంజనేయులు, బోలగాని సుబ్బారావు, సొంటి సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి విజయబాబు తదితరులు అధికారులు పాల్గొన్నారు.

## ధనుర్మాస ఉత్సవాలలో 16వ రోజు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల చీలు రోడ్డులో వేంచేసి ఉన్న రుక్మిణీ సమేత పాండురంగ స్వామి వారి దేవాలయ ప్రాంగణము నందు ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా మంగళవారం 16వ రోజు ఆలయ అర్చకులు రొంపిచర్ల కేశవాచార్యులు అమ్మవారి 16వ పాశురం పఠించి అనంతరం విష్ణు సహస్రనామ పారాయణ, లలితా సహస్రనామ పారాయణ, హనుమాన్ చాలీసా పారాయణ, కృష్ణాష్టకం గోవింద నామాలు, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి మంగళ శాసనం పాటించారు. అనంతరం అమ్మవారికి నైవేద్యము, నిరాజనం, మంత్రపుష్పాలు, భక్తులకు తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడిగా లవ కుమార్



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షునిగా వేమూరుకు చెందిన కోగంటి లవకుమార్ నియమితులయ్యారు.ఈ మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియామక ఉత్తర్వులు అందించింది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వేమురు నియోజకవర్గంలో పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న లవ కుమార్ కు పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు తగు ప్రాధాన్యతనిచ్చి జిల్లా కార్యవర్గంలో స్థానంలో లబింప చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా తన నియామకాన్ని కృషి చేసిన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు, జిల్లా పార్టీ అధ్యక్షులు మెరుగ నాగార్జున లకు లవకుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు,జిల్లా పార్టీలో ఉపాధ్యక్షు లుగా లవ కుమార్ నియామకం పట్ల పలువురు వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలియజేశారు.

# పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ అందజేసిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు జనవరి 1వ తేదీ నూతన సంవత్సరం కావడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందు 31వ తేదీన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని మంగళవారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల లోపు అధికార యంత్రంగంతో కలిసి గ్రామాలలో పట్టణాలలో వార్డులలో వార్డు ప్రెసిడెంట్లు పంచాయతీలలో పంచాయతీ ప్రెసిడెంట్లు ఇంటింటికి తిరిగి పెన్షన్లు అధికార యంత్రాంగం తో కలిసి పంపిణీ చేస్తున్నారని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు సాంబిరెడ్డి, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, పిట్టలవానిపాలెం బీజేపి నాయకులు రామకృష్ణ, శ్రీనివాసరాజు, ఖాజీపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ దండు శ్రీనివాసరాజు,కృష్ణ ముర్తి తెలుగుదేశం, జనసేన, బీజేపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యోన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5న పోటీ పరీక్షలు



అద్దంకి, మేజర్‌న్యూస్: విద్యోన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అద్దంకి, జే.పంగులూరు, ఇంకొల్లు మండలాల పరిధిలో ప్రభుత్వ, ఎయిడెడ్ ఉన్నత పాఠశాలల పదోతరగతి విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించనున్నట్లు ట్రస్టు డైరెక్టర్ దూళిపాళ వీరనారాయణ తెలిపారు. స్థానిక ఎన్టీఆర్. కళాపరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరనారాయణ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ మూడు మండలాల్లో పోటీ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. పట్టణంలోని ప్రకాశం బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 10 నుంచి11 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఇప్పటికే రెండు పర్యాయాలు పరీక్షలు జరిపి, విజేతలకు నగదు బహుమతులు అందించినట్లు చెప్పారు. విజేతలుగా నిలిచిన వారికి ఇంటర్ రెండు సంవత్సరాల్లో కలిపి రూ.20 వేల చొప్పున 15 మందికి నగదు బహుమతులు అందిస్తున్నామన్నారు. కరపత్రం ఆవిష్కరణలో మన్నం త్రిమూర్తులు, తాళ్లూరి బాబూరావు, కందిమళ్ల రత్తయ్య, సుధాకర్ తదితరులు ఉన్నారు.

# పింఛన్ల పంపిణీలో జిల్లాలోనే అగ్రభాగాన అద్దంకి





అద్దంకి, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో జిల్లాలోనే అద్దంకి అగ్రభాగాన నిలిచింది. అద్దంకి పురపాలక సంఘం, మండలం కలిపి మొత్తం 10847 మందికి పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా సాయంత్రం 5:30 సమయానికి 10447 మందికి పింఛన్లు పూర్తి చేశారు. మండల పరిధిలో 6982 మందికి పింఛన్ లు పంపిణీ చేయాల్సి ఉండగా 6735 మందికి, పురపాలక సంఘంలో 3865 మందికి గాను 3712 మందికి పింఛన్లు పంపిణీ చేశారు. మండలంలోని జార్లపాలెం లో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని అటవీశాఖ అధికారి,మండల ప్రత్యేక అధికారి భీమయ్య పరిశీలించారు. పట్టణ పరిధిలో 12 వ వార్డులో కౌన్సిలర్ అత్తులూరి రమేష్ తో కలసి కమీషనర్ రవీంద్ర పింఛన్ల పంపిణీ పరిశీలించారు. 4,10వార్డుల్లోని ఇద్దరు పింఛన్ దారులు మృతి చెందగా వారి భార్యలకు కొత్త పింఛన్లు మంజూరయ్యాయి. నూతనంగా మంజూరైన పింఛన్ల సొమ్మును ఆయా వార్డుల కౌన్సిలర్లు మాగులూరి తిరుపతమ్మ, కొమ్మలపాటి సుధీర్ లు లబ్ధిదారులకు అందజేశారు. వాటిని మంగళవారం పంపిణీ చేశారు.

## పెన్షన్ల మంజూరులో ఇంత వివక్ష



చుండూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వితంతు పెన్షన్ల మంజూరు కోసం ప్రభుత్వం నూతన గా తీసుకొచ్చిన ఉత్తర్వుల ద్వారా వితంతు పెన్షన్ అర్హులైనలబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొండా శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వితంతు పెన్షన్ అర్హులైన లబ్ధిదారులు గత కొన్ని నెలలుగా ఉన్నాయి పెన్షన్ కోసం అర్జీ చేసుకుని మంజూరు కాక అలా ఉండిపోయారని అయితే ప్రభుత్వం నూతనంగా ఇచ్చిన జీవో ద్వారా గత నెల నుండి వితంతులైన అర్హులు మాత్రమే కొత్త పెన్షన్ కు మంజూరు చేసుకునే అవకాశం ఇవ్వ టం జరిగిందన్నారు. ఇందుమూల ంగా గతంలో అర్హులైన లబ్ధిదారులు పెన్షన్ కోసం అర్జీ చేసుకున్న అర్జీలు బుట్ట దాఖ లు అయినట్లేనా అని ప్రశ్నించారు. వితం తువు లైన వారు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుని సచివా లయ చుట్టూ తిరుగుతున్న సచివాలయా అధికారులు ప్రభుత్వం ఇచ్చిన జీవో ద్వారా కొత్త వారికే అవకాశం ఉంటు ందని అంటున్నారని ప్రభుత్వం తక్షణం ఈ విధానాన్ని రద్దు చేసి వితంతువులు అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూ రయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని శివ ప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. వితంతు పెన్షన్ల కోసం మంజూరైన జీవోను రద్దు చేయాలన్నారు.

## ఎస్సీ సామాజిక వర్గ సర్వే గడువు తేదీ పెంచాలి



కంభం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం నిర్వహించిన ఎస్సీ సామాజిక వర్గ సర్వే (హౌస్ హెూల్డ్స్ సర్వే)లో ఎన్నో తప్పులు ఉన్నాయని ఎంతోమందికి కులాల, మతాల కాలమ్స్ దగ్గర తప్పులు నమోదు అయ్యాయి అని తప్పుల సవరణ కోసం ప్రభుత్వం ఇచ్చిన గడువు నేటితో ముగుస్తున్నందున మార్పులు చేసుకోని వేలమంది దళితుల నష్టపోతారని కాబట్టి ప్రభుత్వం మానవతా దృక్పథంతో అభ్యంతరాలు తెలియడానికి మరో 15 రోజులు గడువు పెంచాలన్నారు. అంతే కాకుండా దళితుల్లో ఈ సర్వే గురించి విసృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని మంగళవారం ఉదయం అంబేడ్కర్ పరినిర్వాణ్ భూమి సమ్మాన్ కార్యక్రమ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు అరుణ్ దీప్ ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాని ఫోన్‌లో కోరినట్లు, లేఖ ద్వారా కోరినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మీ విజ్ఞప్తిని ప్రభుత్వానికి తెలియజేస్తానని హామీ ఇచ్చినట్లు అలాగే ముఖ్య మంత్రికి, సాంఘీక సంక్షేమ శాఖా మంత్రికి లేఖల ద్వారా కోరామని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు: గంటా



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన హనుమంతునిపాడు మండల నాయకుడు గంటా శ్రీనివాసులు రెడ్డి బిల్డర్ బెంగళూరు మండల ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు 2025 సంవత్సరం ఆనందంగా గడపాలని తెలిపారు. అలాగే మన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలో అభివృద్ధికి కృషి చేస్తున్నారని మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి విజయాలను సాధించాలని తెలియజేశారు.

## ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ఖాజీపాలెం గ్రామం మంతెన సుబ్బరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్.ఓ వాటర్ ప్లాంట్ ని ప్రారంభించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు సాంబిరెడ్డి, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, పిట్టలవానిపాలెం బిజెపి నాయకులు రామకృష్ణ, శ్రీనివాసరాజు, ఖాజీపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ దండు శ్రీనివాసరాజు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీలో కమీషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యన్.టి.అర్ భరోసా పెన్షన్ ల పంపిణీ కార్యక్రమం జిల్లా కలెక్టర్ జే వెంకట మురళి ఆదేశాల మేరకు బాపట్ల పురపాలక సంఘ పరిధిలో సిబ్బంది ఆర్ఐ ఇమామ్, సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణ, భీమావారిపాలెం సచివాలయం అడ్మిన్ ప్రేమ్ కుమార్ తో కలిసి ఉదయం 5:00 గంటల నుండే లబ్ధిదారులకు వారి గృహాల వద్దే పలు వార్డుల నందు స్వయంగా లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి.

## పారిశుద్ధ్య కార్మికులకు మిఠాయిలు పంపిణీ



రేపల్లే, మేజర్‌న్యూస్: పేటేరు పంచాయతీలో ప్రజలందరూ ఆనందోత్సవాల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి కోరారు. మంగళవారం గ్రామ పంచాయతీలో ఉన్న పారిశుద్ధ్య కార్మికులందరికీ ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి వారికి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ వసుమతి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరూ పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరంలో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అద్భుతమైన జీవితాన్ని గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.అనంతరం గ్రామ పంచాయతీ లోని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి తనయులుకనపర్తి రవి కిరణ్,గ్రామ సెక్రెటరీ డి.శ్రీనివాస రావు పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
బుధవారం 1 జనవరి 2025 పేజీలు 8



# అందరి జీవితాల్లో ఆనందం నింపాలి

**ప్రజలు, ప్రభుత్వాధికారులు, కూటమి నేతలకు 2025 ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు**

**జిల్లా మంత్రులు డా. స్వామి, గొట్టిపాటి, ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్, ఉగ్ర, ఏలూరి, కందుల, ఇంటూరి, ముత్తుముల, కొండయ్య, ఇన్‌చార్జ్‌లు గొట్టిపాటి లక్ష్మీ, గూడూరి ఎరిక్షన్ బాబు, కలెక్టర్ అన్సారియా, ఎస్పీ దామోదర్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంగ్ల నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో ఆనందం, సుఖ సంతోషాలు నింపాలని జిల్లా ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు ఆకాంక్షించారు. జిల్లా మంత్రులు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, బి.ఎన్.విజయకుమార్, ఏలూరి సాంబశివరావు, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎంఎం కొండయ్య, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్‌లు జిల్లా ప్రజలకు, కూటమి కార్యకర్తలు, నాయకులు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆంగ్ల నూతన సంవత్సరంలో సరికొత్త ఆశలు, లక్ష్యాలతో ప్రజలు సిరిసంపదలు, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. 2025లో స్వర్ణాంధ్రప్రదేశ్‌తో పాటు ప్రజలందరూ అభివృద్ధి పథంలో పయనించాలని, ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఆకాక్షించారు. అన్ని సామాజిక వర్గాలు సుస్థిరమైన అభివృద్ధి పథంలో ప్రయాణించేలా కూటమి పాలన ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరి కళ్లలో ఆనందం చూడాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, తెలుగువారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఒకరోజు ముందే పెన్షన్‌దారుల్లో నూతనోత్సాహం

**ఒంగోలులో ముమ్మరంగా లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ**

**గోపాల్‌నగర్‌లో ఇంటింటికి వెళ్లి పింఛను నగదు అందజేసిన ఎమ్మెల్యే దామచర్ల**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒక రోజు ముందే పింఛన్‌దారుల్లో నూతన సంవత్సర ఉత్సాహం వచ్చిందని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నగరంలోని 5వ డివిజన్ గోపాల్ నగర్‌లో దామచర్ల పర్యటించారు. ఇంటింటికి వెళ్లి వృద్ధులకు వితంతువులకు పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. దామచర్ల మాట్లాడుతూ నూతన సంవత్సర కావడంతో ముందు రోజే పెన్షన్ల పంపిణీకి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, లబ్ధిదారుల సంక్షేమం కోసం ఆలోచించే కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మేయర్ సుజాత, కమీషనర్ వెంకటేశ్వరావు, ఒంగోలు నగర టీడీపీ నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.








# మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలి: షేక్ సైదా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించి ప్రపంచ దేశాలలో మూడవ ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశంగా పేరుగాంచే విధంగా కృషి చేసిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా ప్రభుత్వాలకు సూచించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సంస్మరణ సభలో షేక్ సైదా మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టే సమయంలో దేశం పూర్తిగా ఆర్థిక సంక్షోభంలో చిక్కుకొని, ప్రపంచ ఆర్థిక మాంధ్యంలో చిక్కుకొని విలవిలాడుతున్న తరుణంలో అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి ఈదా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ స్వతహాగా ఆర్థికవేత్త అయిన మన్మోహన్ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా, దేశ ఆర్థిక శాఖ మంత్రిగా అనేక బాధ్యతలు నిర్వహించి దేశానికి అమూల్యమైన సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కనిగిరి సమన్వయకర్త, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవరపల్లి సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు షేక్ రసూల్, లీగల్ సెల్ అధ్యక్షులు సుదర్శన రవి, సంతనూతలపాడు నాయకులు చీమకుర్తి సుబ్బారావు, సీనియర్ నాయకులు గోరంట్ల కోటేశ్వరరావు, ఒంగోలు మండల అధ్యక్షులు తెలకపల్లి బుజ్జి, కొండేపినాయకులు, మధు, వేణురాజు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి శిద్దా న్యూఇయర్ శుభాకాంక్షలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర, జిల్లా ప్రజలకు మాజీమంత్రి శిద్దా రాఘవరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 నూతన సంవత్సరం మీ అందరికి శుభం జరగాలని, మీరు మీ కుటుంబాలతో, సన్నిహితులతో సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని, అనుకున్న విజయాలు మీ సొంతం కావాలని ఆకాంక్షిస్తూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం ఉదయం తిరుమలలోని అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి.






జన్మదిన శుభాకాంక్షలు
స్నేహశీలి, మృదుస్వభావి,
మంచి మనిషి సహృదయులు
శ్రీ మద్దిశెట్టి రవీంద్ర గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
మారం వెంకట రెడ్డి
తాళ్ళూరు మండల జడ్.పి.టి.సి. సభ్యులు



నూతన సంవత్సర శుభాకాంక్షలు
2025
నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, పేద ప్రజల
ఆశాజ్యోతి, డైనమిక్ లీడర్
టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి
డా॥ గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్ గారికి
నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు, మండల ప్రజలకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
2025
బేతపూడి రామారావు
మండల టిడిపి నాయకులు
రాగిపిండి నాగేశ్వరరెడ్డి
మండల టిడిపి నాయకులు
ముండ్లమూరు




2025
వైయస్సార్ సీపీ నాయకులకు,
కార్యకర్తలకు, అభిమానులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
నియోజకవర్గ ప్రజలందరికి
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
డా॥ దద్దాల నారాయణ
వైయస్సార్ సీపీ కనిగిరి ఇన్‌ఛార్జి
బత్తుల నాగార్జునరెడ్డి
వైసిపి నాయకులు, నల్లగండ్ల
హనుమంతునిపాడు మండలం
బత్తుల నారాయణమ్మ
సర్పంచ్, నల్లగండ్ల
హనుమంతునిపాడు మండలం




వైయస్సార్ సీపీ నాయకులకు,
కార్యకర్తలకు, అభిమానులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
నియోజకవర్గ ప్రజలందరికి
నూతన సంవత్సర & సంక్రాంతి
శుభాకాంక్షలు
2025
మితికేల గురవయ్య
వైయస్సార్ సీపీ
టి.యు.సి. జిల్లా అధ్యక్షులు
డా॥ దద్దాల నారాయణ
వైయస్సార్ సీపీ కనిగిరి ఇన్‌ఛార్జి
మితికేల వరుణ్ కుమార్
వైయస్సార్ సీపీ ఐటీ వింగ్ చెన్నై




నూతన సంవత్సర శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు,
అధికారులకు, ప్రజా ప్రతినిధులకు,
మిత్రులకు, మండల ప్రజలకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
2025
బి. విజయ్ వినూత్న
బి. రామచంద్రరావు
డాక్యుమెంట్ రైటర్, కంభం




సయ్యద్ మాజీ
మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు,
మిత్రులకు, మండల ప్రజలకు
నూతన సంవత్సర & సంక్రాంతి
శుభాకాంక్షలు
2025
సెల్ : 7675959919, 8499066440, 8919168472
మాజ్ ఫర్నీచర్ & గ్లాస్ వర్క్
ఆర్.టి.సి. బస్టాండ్‌లో రిలయన్స్ స్మార్ట్ ప్రక్కన, కంభం
మావద్ద ఫర్నీచర్, కబోర్డ్స్, దారబందరాలు, కిటికీలు, అల్యూమినియం పార్టిషన్స్, సైలింగ్,
ఎలివేషన్ వర్క్స్, యాసిడ్ వర్క్స్, డిజైన్ వర్క్స్, అల్యూమినియం బాత్ రూం డోర్స్
మరియు అన్నిరకముల వర్క్స్ చేయబడును.


టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి
డా॥ గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్ గారికి
నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
HAPPY NEW YEAR 2025
ఇత్తడి దినకర్
3వార్డు కౌన్సిలర్, దర్శి
పత్తిపాటి అంజినాయుడు
మండల ఐ-టిడిపి కన్వీనర్, దర్శి


నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
నూతన సంవత్సరంలో విద్యాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ....
ప్రజా ప్రతినిధులకు, విద్యాశాఖా ఉన్నతాధికారులకు, విద్యార్థుల
తల్లిదండ్రులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
2025
నూతన సంవత్సర శుభాకాంక్షలు
నీలం దేవరాజ్
యం.ఈ.ఓ., భట్టిప్రోలు-2
మరియు కార్యాలయ సిబ్బంది
పులి లాజర్
మండల విద్యాశాఖాధికారి - భట్టిప్రోలు-1


టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి
డా॥ గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్ గారికి
నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
నందు వెంకటరావు
రాష్ట్ర టిడిపి దివ్యాంగుల
ఆర్గనైజేషన్ సెక్రటరీ
పూసల ఓబయ్య
దర్శి నియోజకవర్గం దివ్యాంగుల
సంఘం అధ్యక్షులు


ముబీనా హాస్పిటల్
బైపాస్ రోడ్‌మీద, రావిపాడు రోడ్ మలుపు దగ్గర, కంభం
సెల్ : 9494087752, 9491667379
24/7 EMERGENCY SERVICE
బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు,
కంభం మరియు పరిసర
గ్రామాల ప్రజలకు హృదయపూర్వక
నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు
డా॥ షేక్ ఇస్మాయిల్ గారు
M.D., Gen ఫిజీషియన్
బి.పి., షుగర్, థైరాయిడ్, విషజ్వరాలు,
పాయిజన్ కేసులు, వైద్యనిపుణులు
2025
డా॥ షేక్ ముబీనా గారు
M.B.B.S.,D.Ortho, CPCR
ఎముకల కీళ్ళ స్పెషలిస్ట్


టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి
డా॥ గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్ గారికి
నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మిత్రులకు
శ్రేయోభిలాషులకు నియోజకవర్గ ప్రజలకు
నూతన సంవత్సర
& సంక్రాంతి
శుభాకాంక్షలు
2025
డా॥ గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్ గారు
దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి
కొర్రపాటి కోటేశ్వరరావు, M.Sc
టిడిపి నాయకులు, పోలవరం


నూతనసంవత్సర
& సంక్రాంతి
శుభాకాంక్షలు
కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత,
నిత్యశ్రామికులు, శాసనసభ్యులు
శ్రీ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గారికి
నాయకులకు, కార్యకర్తలకు,
శ్రేయోభిలాషులకు,
మిత్రులకు, మండల ప్రజలకు,
నూతన సంవత్సర & సంక్రాంతి
శుభాకాంక్షలు
2025
దేవిరెడ్డి రామిరెడ్డి
రిటైర్డ్ ఉపాధ్యాయులు టి.డి.పి. నాయకులు
రామగోపాలపురం వెలిగండ్ల మండలం.


నూతన సంవత్సర & సంక్రాంతి శుభాకాంక్షలు
కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, ప్రజా సేవకులు,
మా డైనమిక్ శాసనసభ్యులు
డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గారికి
నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, నియోజకవర్గ ప్రజలకు
నూతన సంవత్సర
& సంక్రాంతి
శుభాకాంక్షలు
2025
తుమ్మా ఆంజనేయరెడ్డి
అయ్యన్నకోట, పామూరు మండలం

## విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉన్నత పాఠశాల దోర్నాలలో మంగళవారం మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ నాయక్ ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది మండలంలోని ఉన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు వారు తయారు చేసిన ప్రాజెక్టుతో ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను వెలికి తీసి వారి ప్రతిభకు పదును పెట్టేందుకు సైన్స్ ప్రాజెక్టులు నిర్వహిస్తున్నామని విద్యాశాఖ అధికారి అన్నారు. దోర్నాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ రెడ్డి మాట్లాడుతూ విజ్ఞానం ఆవశ్యకత విద్యార్థులు సైన్స్ గొప్పతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విజేతలకు మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ నాయక్, బహు మతులు, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు సిఆర్‌ఎంటిలు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రదానం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉమ్మనపల్లి గ్రామంలో యు.ఎస్.పి లెవెన్ హంటర్స్ యూత్ వారు నిర్వహించిన మెగా టోర్నమెంట్‌లో ఫైనల్స్‌కి విచ్చేసి గెలిచిన వారికి మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి దాత ఉమ్మనపల్లి పంచాయతీ టీడీపీ అధ్యక్షులు యాలనాటి చిన్న కోటయ్య రూ.20,116లు, కనిగిరి టీం దక్కించుకుంది. రెండవ బహుమతి దాత పులేం బాలయ్య రూ.15,116లను దక్కించుకున్న లెవెన్ హంటర్స్ టీం, ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పులేం పాపయ్య, గాయం రామిరెడ్డి చీకటి వెంకట సుబ్బయ్య, ముక్కు శ్రీనవాసరెడ్డి, సలీకినీడి రాజేష్, యాలనాటి బలరాం తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారెడ్డిపల్లి, మీర్జాపేటలో 'పొలం పిలుస్తుంది'



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నారెడ్డిపల్లి, మీర్జాపేట గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏవో టి. వెంకటేశ్వర్లుఅధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఏఓ మాట్లాడుతూ కంది 52 రకం సాగు చేసిన పంటలో నైతే పూత మళ్లీ వచ్చే దానికి అవకాశం ఉందని, మిగతా రకాల కొరకు పురుగు మందు పిచికారి సమయంలో ఎకరాకు 1కెజీ 13.0.45ను కలిపి పిచికారి చేసుకొనటం వలన కొంతమేర పూత రాగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యాన శాఖ అధికారి డి.రమేష్ మిరప పంటను గురించి మాట్లాడుతూ రైతులకు మిరప పంటలో చేపట్టవలిసిన యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. కార్యక్రమంలో మీర్జాపేట సర్పంచ్ పెద్ద మీరయ్య, గ్రామ సహాయక సిబ్బంది దేవేంద్ర గౌడ్, విష్ణు, సావిత్రి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- యేరువ చెంచి రెడ్డి**

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గం వెలిగండ్ల మండలం కంకణంపాడు పంచాయతీలోని అగ్రహారం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు యేరువ చెంచి రెడ్డి మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు 2025 సంవత్సరంలో సుఖశాంతులతో వర్ధిల్లాలన్నారు.

# దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించిన మంత్రి అనగాని



రేపల్లే, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన అంకమ్మ చెట్టు వద్దగల మురుగు కాలువ పారుదల గుంటను మురుగు కాలువగా ఏర్పాటు చేసేందుకు మంత్రి అనగాని సత్య ప్రసాద్ ప్రత్యేక నిధులను కేటాయించారని ఆయన సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు.మంగళవారం మురుగు కాలువ నిర్మాణ నిమిత్తం మంజూరైన నిధులతో పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రహదారిలో గుంటను హైవే వారిదని చెప్పి కాలయాపన చేశారని ఆరోపించారు. గతంలో రహదారి మధ్యలో మురుగు కాలువ గుంట వల్ల అనేక ప్రమాదలు జరిగాయని అధికారులు దృష్టికి తీసుకెళితే హైవే వారిదని సమస్యను పరిష్కరించకుండా వదిలేశారని మంత్రి అనగాని సత్యప్రసాద్ సమస్యను గుర్తించి వెంటనే ప్రత్యేక నిధులను హెచ్చించి సమస్యను పరిష్కరించడంతో ప్రజలందరూ ఆనంద వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.కొన్ని సంవత్సరాల కాలం గుంట వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ప్రజల సమస్యలను తన సమస్యలుగా గుర్తించి వారికి అన్ని విధాల అండగా ఉండేందుకు మంత్రి అనగాని నిరంతర శ్రమిస్తున్నారని అందులో భాగంగా నే నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడలో ముందుంటున్నారని నియోజకవర్గం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సాంబ శివరావు తెలుగు దేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'సూర్య పత్రిక' సకల జనుల గొంతుక



టంగుటూరు, మేజర్‌న్యూస్: సూర్య దినపత్రిక సమాజంలోని సకల జనుల గొంతుక అని శ్రీ చైతన్య పబ్లిక్ హై స్కూల్ కరస్పాండెంట్ వి,వి, రమణ పేర్కొన్నారు. స్థానిక శ్రీ చైతన్య పబ్లిక్ హైస్కూల్ నందు మంగళవారం శ్రీ చైతన్య పబ్లిక్ హై స్కూల్ కరస్పాండెంట్ వివి రమణ, ప్రధానోపాధ్యాయురాలు ఎన్.వెంకాయమ్మ, అకడమిక్ డైరెక్టర్ రాజసింహ చేతుల మీదుగా సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దినపత్రిక సమాజంలోని బడుగు, బలహీన, దళిత, పేద ప్రజల పక్షానే కాకుండా సకల జనుల హక్కులు కోసం సూర్య పత్రిక నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. సూర్య పత్రికలో వచ్చే అన్ని రకాల కథనాలు పాటకలను విశేషంగా ఆకట్టుకుంటుందని తెలిపారు. సూర్య పత్రికకు సారథ్యం వహిస్తున్న నూకారపు సూర్య ప్రకాశరావు గారికి, జిల్లా మేనేజర్ గొట్టిపాటి నాగేశ్వరరావుకి, సూర్య పాత్రికేయులకు అభినందనలు తెలుపుతున్నట్లు రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పబ్లిక్ హై స్కూలు ప్రధానోపాధ్యాయులు ఎన్, వెంకాయమ్మ, అకాడమిక్ డైరెక్టర్ రాజసింహ, టంగుటూరు సూర్యా ప్రతినిధి కెసి కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణిలో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 2వ వార్డు, రాజానగర్‌లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణిలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని ఇంటింటికి వెళ్లి పెన్షన్ దారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి నెలలో ఇచ్చే పెన్షన్‌ని ఒకరోజు ముందుగానే పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, ఏకైక సీఎం నారా చంద్రబాబు నాయుడు అని సంతోషభావం వ్యక్తం చేశారు. పెన్షన్ దారులకు ఇది ఎప్పటికీ మర్చిపోలేని రోజుగా ఉంటుందని, కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలంతా ఆనందభావం వ్యక్తం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి తీరుతామని, రాష్ట్రంలో పాలన సాగిస్తున్నది ప్రజలకు మంచి చేసే మంచి ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, నగర పంచాయతీ కమీషనర్ వెంకటదాసు, ఎంపీడీవో చెన్నారావు, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, సచివాలయం ఉద్యోగులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు



కంభం, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈవో బి.మాల్యాద్రి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీపీ చేగిరెడ్డి తులసమ్మ, జడ్పిటిసి కొత్తపల్లి జ్యోతి, సర్పంచి రజిని రిబ్బన్ కటింగ్ చేసి వైజ్ఞానిక ప్రదర్శనలను ప్రారంభించారు. మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాల ప్రాజక్టులను అందరూ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్దులు ప్లాస్టిక్ రహిత జీవన విధానానికి అనుసంధానంగా రూపొందించిన పర్యావరణ పరిరక్షణ ప్రాజక్టు నమూనాను ముఖ్య అతిధులు ప్రశంసిస్తూ మానవాళి మనుగడకు, విజ్ఞాన శాస్త్ర విస్తరణకు పర్యావరణ పరిరక్షణ అనివార్యమని, విజ్ఞాన శాస్త్రం, మనిషి జీవన ప్రమాణాలు పర్యావరణ సమతుల్యతతో ముడిపడివుంటాయని, మార్గదర్శక గురువు సత్య రామారావును ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్ర మంలో విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాశాఖ అధికారి బి.మాల్యాద్రి, సిఆర్పీలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఆదిన సుబ్బారావు మృతి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకులు, భట్టిప్రోలు సాగునీటి సంఘం డైరెక్టర్ ఆదినబసవ పున్నయ్య తండ్రిగారైన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఆదిన వెంకట సుబ్బారావు మృతి తీరని లోటని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.సోమవారం సాయంత్రం అనారోగ్య కారణాల దృష్ట్యా వెంకట సుబ్బారావు మృతిచెందారు.ఆదిన సుబ్బారావు శ్రీ గంగా పార్వతి సమేత హెమ స్వామి వారి దేవస్థాన లక్ష బిల్వార్చన మహోత్సవ అధ్యక్షులుగా పలు సంవత్సరాలు కార్యక్రమాలను చేపట్టి ప్రజల మన్ననలను చూరగొన్నారు. సుబ్బారావు మృతి విషయం తెలుసుకున్న ఆనందబాబు మంగళవారం ఉదయం భట్టిప్రోలు విచ్చేసి సుబ్బారావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆనందబాబు వెంట రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు, డొక్కు శ్రీనివాసరావులు,యడ్ల జయశీలరావు,కంభం సుధీర్ తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులున్నారు.

## మిరప రైతులకు శిక్షణ



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని లింగోజిపల్లి గ్రామంలో మిరప రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి రవీంద్రబాబు గారు సీనియర్ సైంటిస్ట్ హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ దర్శి వారు మాట్లాడుతూ మిరపలో సస్యరక్షణ, సమగ్ర పోషక యాజమాన్య చర్యల గురించి వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమం అనంతరం మాగుటూరు గ్రామంలోని మిరప, బత్తాయి తోటలను పరిశీలించడం జరిగినది. ఉద్యాన అధికారి మాట్లాడుతూ వేసిన ప్రతి పంట పంట నమోదు, పంటల భీమా చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి డి.శ్వేత, ఉద్యాన విస్తరణ అధికారి శేషగిరి, వ్యవసాయ సహాయకులు శ్రీమంతు, రైతులు పాల్గొన్నారు.

## సైన్సుతో జ్ఞానం పెంపొందుతుంది



కర్లపాలెం, మేజర్‌న్యూస్: విద్యార్థులలో వైజ్ఞానిక దృక్పథం పెంపొందించడానికి సైన్సు ఎగ్జిబిషన్ లు ఉపయోగపడతాయని మండల విద్యాశాఖాధికారి ఎన్ విజయశ్రీ అన్నారు.కర్లపాలెం ఎంవిరాజుపాలెం హైస్కూల్ లో మండల నూడల్ అధికారి శేషు ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్సు ఎగ్జిబిషన్ నిర్వహించారు.ఏడు పాఠశాలల స్టూడెంట్ గ్రూప్, స్టూడెంట్స్ గ్రూప్స్,టీచర్ గ్రూపులు తాము తయారు చేసినవి ప్రదర్శించారు. ఈ సందర్భంగా విజయశ్రీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు పి.విజయబాస్క రరెడ్డి, టి.వెంకటరాజు,వేణుమాధవ్, పి.మల్లిఖార్జున రెడ్డి ,స్కూల్ చైర్మన్ పులుగు రాంబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఖాతాదారులకు బ్యాంక్ సేవలు అందించడంతో పాటు ప్రజలకు సంక్షేమం అందించేందుకు కూడా యూనియన్ బాంక్ ముందు వరుసలో ఉంటుందని అల్ ఇండియా యూనియన్ బాంక్ ఆఫీసర్స్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మెండు మహేంద్ర భాస్కరరావు అన్నారు. కర్లపాలెం యూనియన్ బ్యాంకులో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరంను నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరరావు, రెడ్ క్రాస్ సొసైటీ కర్లపాలెం చైర్మన్ ఇనకోల్లు పోలీసు రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ కె.మానస, బాంక్ సిబ్బంది జగదీష్, దిలీప్,రాజ మోహనరెడ్డి, బానుఫణీద్ర, రెడ్ క్రాస్ బాపట్ల ,రేపల్లె సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఉపాధ్యాయులకు సత్కారం




కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు కోటారెడ్డి నగర్‌లోని శ్రీచైతన్య స్కూలులో మంగళవారం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్కూలు ప్రిన్సిపాల్ బి.సురేష్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో జరిగిన పదో తరగతి ఫలితాలలో గరిష్ట మార్కులతోపాటు (596/600), అత్యధిక మార్కులు సాధించేలా కృషి చేసిన ఉపాధ్యాయులను సత్కరించారు. ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యక శ్రద్ధ చూపి కృషి చేయడం వల్ల మంచి ఫలితాలు వచ్చాయని తెలిపారు. ఏఓ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంటే విద్యార్థుల అభివృద్ధికి నిరంతరము శ్రమించే అక్షర కార్మికుడని కొనియాడారు. కోఆర్డినేటర్ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు చదువును కష్టముతో కాకుండ ఇష్టముగా చదవాలన్నారు. ఈ కార్యక్రమంతో పాటు అడ్వాన్స్ నూతన సంవత్సరం 2025 వేడుకలు కూడా ఘనంగా చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీన్ బ్రహ్మయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ శివయ్య, 10 క్లాసు ఇంచార్జ్ మోహన్ రావు, ఏఓ సురేష్ నాయిడు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీకేఆర్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను అవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే ఉడుముల



పొదిలి, మేజర్‌న్యూస్: సీసీకేఆర్ నూతన సంవత్సర క్యాలెండరును మంగళవారం కంభం మాజీ శాసన సభ్యులు ఉడుముల శ్రీనివాసులురెడ్డి సీసీకేఆర్ మేనేజర్ మందలపు శ్రీనివాసులురెడ్డిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన మురళి కృష్ణ, జడ్పీటీసీ అక్కి దాసరి ఏడుకొండలు, మండల సచివాలయం కన్వీనర్ ఎస్ పెద్ద వెంకట రెడ్డి , విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ఏలూరి సంజీవ రెడ్డి, ఎంఆర్‌ఎఫ్ వెంకటేశ్వర్లు రెడ్డి, సీసీకేఆర్ కాశీం, గోరె వెంకటేశ్వర్లు, తదితరులు ముఖ్యులు పాల్గొన్నారు

## ఐ టీడీపీ కో ఆర్డినేటర్ కోటపాటి రాము మృతి

### మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొట్ల గూడూరు గ్రామానికి చెందిన ఐ టీడీపీ కోఆర్డినేటర్ కోటపాటి రామ్మోహన్‌రావు మృతి చెందారు. ఇటీవల అనారోగ్యానికి గురై కార్పొరేట్ వైద్యశాలలో వైద్య సేవలు పొందుతూ మంగళవారం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, సయ్యద్ అమీర్ బాబు, షేక్ జంషీర్, మార్నేని రామకృష్ణ, యారవ శ్రీనివాసులు, మద్దిశెట్టి రమాదేవి, చల్లా కిషోర్, మోరుబోయిన నరసింహారావు తదితరులు పాల్గొని భౌతికాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఫలించిన ఎమ్మెల్యే ఇంటూరి కృషి ఆనందంలో రైతులు

### కుడి కాలువ గేటు మరమ్మత్తు పనులు పూర్తి – ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు



కందుకూరు,మేజర్‌న్యూస్: రాళ్లపాడు ప్రాజెక్టు కుడి కాలువ గేటు మరమ్మత్తు పనులు గత 25 రోజులుగా నుండి జరుగుతుండగా కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నిత్యం రేయింబవళ్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అధికారులకు కావలసిన సహాయ సహకారాలను అందిస్తూ ఎట్టకేలకు మంగళవారం పూర్తిస్థాయిలో మరమ్మత్తు పనులు పూర్తిచేసి రైతులకు కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు. గేటు మరమ్మత్తు పనులు పూర్తయ్యే వరకు పెద్ద పెద్ద మోటర్ల ద్వారా పంటలు ఎండిపోకుండా నిత్యం నీటి సరఫరా కాలువల ద్వారా రైతులకు అందిస్తూ, గేటు మర మ్మత్తు పనులు పూర్తిస్థాయిలో చేయించి కాలువల ద్వారా నీటిని విడుదల చేసి తమ పంట పొలాలు ఎండిపోకుండా ఒక రైతు బిడ్డగా మమ్మల్ని ఆదుకున్న ఇంటూరి నాగేశ్వరరావుకి రాళ్లపాడు ఆయకట్టు రైతాంగం కృతజ్ఞతలు తెలిపారు.

# నియోజకవర్గంలోని సమస్యలు సియం దృష్టికి

### దర్శి అభివృద్ధి బాధ్యత నాది చంద్రబాబు

### నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ విన్నపాలకు సానుకూలత



దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని పలు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని దర్శి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కోరారు. పల్నాడు జిల్లా, నరసరావుపేట నియోజకవర్గంలోని యలమంద గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని దర్శి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి దర్శి నియోజకవర్గ సమస్యలపై ఆయనకు విన్నవించారు. మండలాల మధ్య రాకపోకలకు అంతరాయం లేకుండా దొనకొండ - దర్శి మధ్య రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా దర్శి పట్టణంలో అన్నా క్యాంటీన్ వెంటనే ఏర్పాటు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గ్రామాల రోడ్ల అభివృద్ధికి పంచాయతీరాజ్ నిధులను మంజూరు చేయాలని ఆమె కోరారు. తదితర అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వినతిపత్రాన్ని అందజేశారు. మనం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు వెళుతున్నట్లు ఏడు నెలల కాలంలో దర్శి నియోజకవర్గంలో చేపట్టిన పలు కార్యక్రమాలను ముఖ్యమంత్రికి డాక్టర్ లక్ష్మీ వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి దర్శి అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు డాక్టర్ లక్ష్మీ వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి డాక్టర్ లక్ష్మీ కృతజ్ఞతలు తెలిపారు.

# సోలార్ విద్యుత్తును సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి డాక్టర్ స్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి సూర్యోదయ యోజన పథకములోని భాగంగా సోలార్ విద్యుత్ వినియోగం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని సోలార్ విద్యుత్ వినియోగం గురించి, వాటి ఉపయోగాలు గురించి వివరించారు. ముఖ్యంగా సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలంటే 60 వేల రూపాయలు ఖర్చవుతుందని అందులో లబ్ధిదారులకు 30,000 సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. దీనికి డ్వాక్రా గ్రూపులో బ్యాంకుల ద్వారా రుణాలు పొందుకోవచ్చని తెలిపారు. దీనివలన150 యూనిట్లకు వచ్చే పదిహేను వందల రూపాయలు బిల్లులు తగ్గిపోయి, మిగిలిన విద్యుత్తు లబ్ధిదారులు ఇతరులకు అమ్ముకోవచ్చని తెలిపారు. రాష్ట్ర మారి టైం కార్పొరేషన్ చైర్మన్ దావసాల సత్య మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టు కింద తూర్పునాయుడుపాలెంలో సోలార్ విద్యుత్ ప్రాజెక్టును ప్రారంభించిన నందున గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ అధికారులు, పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ కులగణ అభ్యంతరాల తేదీని పొడిగించాలి



కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: ఎస్సీ కుల గణన మీద జరుగుతున్న అభ్యంతరాల తేదీని మరికొన్ని రోజులు పొడిగించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో కందుకూరు సబ్ కలెక్టర్‌ను కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరసింగరావు మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు వర్ల దేవదాసు మాదిగ మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు నేలపాటి రాజు మాదిగ, జిల్లా కో కన్వీనర్ గౌడపేరు కాంతారావు మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ కందుకూరు నియోజకవర్గం ఇన్చార్జి రావినూతల ముత్తు మాదిగచ జిల్లా కోకన్వీనర్ చదలవాడ కిట్టు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు వేముల అనిల్ మాదిగ చంద్ర మాదిగ రాజేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారంలో 'సూర్య' ప్రథమస్థానం

### సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పువ్వాడి వెంకటేశ్వర్లు

పామూరు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారంలో నేటి దినపత్రిక సూర్య ప్రథమ స్థానంలో ఉందని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని శేష మహల్ థియేటర్ ప్రాంగణంలో మంగళవారం నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను పువ్వాడి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు, పాలకుల దృష్టికి తీసుకువస్తూ వాటి పరిష్కారానికి సూర్య పాటుపడుతుందన్నారు. సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సూర్య పామూరు రిపోర్టర్ ఉప్పుగండ్ల రమేష్, టిడిపి నేతలు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, గొడుగులూరి కిరణ్, మన్నం రమణయ్య, షేక్ కాజా రంతుల్లా, నల్లబోతుల వెంకటేశ్వర్లు, కొంపల్లి రాజేంద్ర, బత్తుల సత్యనారాయణ, కుందూరు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



కందుకూరు, మేజర్ న్యూస్: కందుకూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల ప్రజలకు కుప్పం నియో జకవర్గ సమన్వయ కర్తల చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ 2025 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2025 సంవత్సరం ప్రజలందరికీ మంచి జరగాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథంలో ముందుకు సాగుతాయని అన్నారు. 2025ఆంగ్లనూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్సీ డాక్టర్ శ్రీకాంత్ ఆకాంక్షించారు.

## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

### టిడిపి కూటమి నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల ప్రజలకు కోవిలంపాడు పంచాయతీ ప్రజలకు నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలువుతున్నట్లు మండలంలోని కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు, టిడిపి నాయకులు షేక్ నాయబ్ రసూల్(బడే) చంద్రపూర్(మహారాష్ట్ర), అమడసాని బాలకేశవరెడ్డి, ఆర్.కె.వలి, మండల జనసేన నాయకులు గూడంశెట్టి రవికుమార్ తెలిపారు. ఈసందర్భంగా నూతనసంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని డైనమిక్ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నాయకత్వంలో కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి చెంది నియోజకవర్గ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు బాలకేశవరెడ్డి, బడే నాయబ్ రసూల్, రవికుమార్, ఆర్.కె.వలి అన్నారు.

## జనసేన కనిగిరి ఇంచార్జ్ వరికూటిని కలిసిన కాసు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్



పొదిలి,మేజర్ న్యూస్: ప్రముఖ పారిశ్రామికవేత్త కాసు వెంకటేశ్వరరెడ్డి (యు ఎస్ ఏ - టెక్సస్ సిటీ ) మంగళవారం జనసేన పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇంచార్జ్ వరికూటి నాగరాజు స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


వేమూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత,
నిత్యశ్రామికులు,
మా డైనమిక్ శాసనసభ్యులు
శ్రీ నక్కా
ఆనంద్‌బాబు గారికి
నాయకులకు, కార్యకర్తలకు,
అభిమానులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, నియోజకవర్గ ప్రజలకు
2025
నూతన సంవత్సర శుభాకాంక్షలు
తిరువీధుల ఉదయ భాస్కర బాలాజీ
జడ్.పి.టి.సి., భట్టిప్రోలు


2025
భారతదేశ ప్రధాని మంత్రి వర్యులు
గౌ॥ శ్రీ నరేంద్రమోడి గారికి
నాయకులకు, కార్యకర్తలకు,
అభిమానులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, నియోజకవర్గ ప్రజలకు
నూతన సంవత్సర
శుభాకాంక్షలు
యాఖతల్లి బేగ్
బాపట్ల జిల్లా భారతీయ జనతాపార్టీ
మైనార్టీ ఉపాధ్యక్షులు, భట్టిప్రోలు


ఇది మొదలుకొని మితిలేకుండా వృద్ధియు క్షేమమును కలుగును గాక...
నూతన దేవాలయము
నిర్మాణము గురించి ప్రార్థించ మనవి
సెయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ చర్చి, చీరాల
క్రిస్మస్
నూతన సంవత్సర
శుభాకాంక్షలు
COME UNTO ME
రెవ. పిల్లి దేవదాస్, పాస్టర్
పోకూరి నాని బాబు, అడిషనల్ పాస్టర్
దేట అశోక్ కుమార్, ఛైర్మన్, పి.సి.సి.
పేర్లి ఆనంద బాబు, ప్యారిష్ ట్రెజరర్
పి.సి.సి. కమిటీ సభ్యులు
శ్రీ బొనిగల యేసు
శ్రీ యెరిచర్ల రమేష్‌బాబు
శ్రీ బొనిగల సాంబయ్య
శ్రీ వీర్లపు రంగరాజు ప్రసాద్
శ్రీ తెలగతోటి భాస్కరరావు
శ్రీ కంభం లూథర్ విన్సెంట్
శ్రీ మల్లెల విజయ్ కుమార్
శ్రీ గర్నెపూడి వసంతరావు
శ్రీ యాతం క్రాంతి కుమార్
శ్రీ పేర్లి మోహన్ బాబు
శ్రీ గార్లెముచ్చు అశోక్ కుమార్
శ్రీ యండ్రపాటి సునీల్
శ్రీ పేర్లి ప్రదీప్ కుమార్
కో-ఆప్షన్ సభ్యులు :
శ్రీమతి దేట భారతి, శ్రీ బొనిగల హెన్రీ మార్టిన్, శ్రీ తానికొండ అజయ్
యల్.సి.సి., స్త్రీల సమాజం, యూత్ లీగ్, సండే స్కూల్


నూతన సంవత్సర
మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు
నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, నిత్యశ్రామికులు, మా డైనమిక్ శాసనసభ్యులు
శ్రీ నక్కా ఆనంద బాబు గారికి తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు
అభిమానులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు, నియోజకవర్గ ప్రజలకు
2025
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
తూనుగుంట్ల సాయిబాబా
టి.డి.పి. రాష్ట్ర కార్యదర్శి
డొక్కు శ్రీనివాసరావు
నియోజకవర్గ రైతు నాయకులు
డొక్కు శ్రీనివాసరావు
నిటి సంఘం వైస్ ఛైర్మన్
గాత్రం భావన్నారాయణ
టిడిపి నాయకులు
వంగర వీరయ్య
పంచాయితీ 16వ వార్డు మెంబర్
యడ్ల జయశీలరావు
మాజీ వైస్ ఎం.పీ.పీ.
కంభం సుధీర్
ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి
కొర్నిపాటి లోకానంద్
టిడిపి నాయకులు
ఇర్ఫాన్ బేగ్
నియోజకవర్గ టిడిపి తెలుగు యువత
కుంచే వెంకటేశ్వరరావు
సాగునీటి సంఘం డైరెక్టర్
ఆదిన బసవ పున్నయ్య
నీటి సంఘం డైరెక్టర్
కసుకుర్తి గోవిందు
నీటి సంఘం డైరెక్టర్
సొంఠి శివాజీ
నీటి సంఘం డైరెక్టర్
యార్లగడ్డ పాండురంగారావు
నీటి సంఘం డైరెక్టర్
గండికోట రామకృష్ణ
తెలుగుదేశం పార్టీ నాయకులు
లంకా ప్రసాదు
తెలుగుదేశం పార్టీ నాయకులు
వేల్పూరి నాగేశ్వరరావు
తెలుగుదేశం పార్టీ నాయకులు
యర్రంశెట్టి శంకర్
తెలుగుదేశం పార్టీ నాయకులు
రుస్తుం వలీ బాషా బేగ్
ఉర్దూ స్కూల్ విద్యా కమిటీ ఛైర్మన్
అన్వర్ ఆలీ
తెలుగుదేశం పార్టీ నాయకులు
యార్లగడ్డ శ్రీను
తెలుగుదేశం పార్టీ నాయకులు
మండ్రు శ్రీనివాసరావు
తెలుగుదేశం పార్టీ నాయకులు
జాలాది సామ్రాట్
తెలుగుదేశం పార్టీ నాయకులు
చల్లా నాగరాజు
ఎస్సీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి
ఆదిన తాండవ కృష్ణ
ఫీల్డ్ అసిస్టెంట్
బలిజేపల్లి అర్జునరావు
టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి
సయ్యద్ ఇంతియాజ్
టిడిపి గ్రామ కార్యదర్శి
పొనుగుపాటి పున్నారావు
రజక సంఘం మాజీ అధ్యక్షులు
సయ్యద్ ఇస్మాయిల్
పంచాయితీ 12వ వార్డు మెంబర్
బెల్లంకొండ రవి
తెలుగుదేశం పార్టీ నాయకులు

## ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర



అద్దంకి, మేజర్‌న్యూస్: ధాన్యానికి ప్రభుత్వం గిట్టుబాటు ధర అందిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండలంలోని ధర్మవరం, శంఖవరప్పాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి మాట్లాడుతూ వరి కి మద్దతు ధర గ్రేడ్ ఏ రకం క్వింటాల్ కు 2320 అందిస్తున్నట్లు తెలిపారు. బస్తాలు ప్రభుత్వమే ఉచితం గా సరఫరా చేస్తుందని, రవాణా చార్జీలు కూడా ప్రభుత్వమే చెల్లిస్తున్నారని తెలిపారు. తేమ శాతం 17 లోపు ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రోజీ, ప్రియాంక, అంకారావు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేది ఒక్క కూటమి ప్రభుత్వానికే సాధ్యమని సర్పంచ్ పీతా శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండలం చింతాయపాలెం గ్రామంలో వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను గ్రామ సర్పంచ్ పీతా శ్రీనివాసరావు అధికారులతో కలసి అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకొన్న కూటమి ప్రభుత్వం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఇచ్చిన మాట ప్రకారం మొదటి నెల నుంచే పెన్షన్ పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని టీడీపీ నాయకులు, యూనిట్ ఇంచార్జి మాడా శ్రీనివాసరావు అన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను ఉదయాన్నే ఇంటింటికి పంపిణి వెళ్లి నల్లమోతువారిపాలెం టీడీపీ నాయకులు, యూనిట్ ఇంచార్జ్ మాడా శ్రీనివాసరావు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మునిపల్లి చిన్నా, జనసేన గ్రామ పార్టీ ఇంచార్జ్ గరిగంటి శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా, వితంతు పెన్షన్ అందజేత



తర్లుపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు భర్త చనిపోయిన నెల లోపే పెన్షన్ మంజూరు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వం కల్పించగా తూచా తప్పకుండ అధికారులు అమలు చేస్తున్నారు. మండలంలో వితంతు పెన్షన్ కొత్తవి ముగ్గురికి మంజూరైన పెన్షన్ ఆర్డర్ను పెన్షన్ నగదును టీడీపీ నాయకులు కంచర్ల కాశయ్య, తాడివారిపల్లి సర్పంచ్ జాన్ రత్నం చేతుల మీదుగా బాలమ్మకి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పంచాయతీ సెక్రటరీ ఎం.అనూష, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ శ్రీధర్ రెడ్డి, వీఆర్ఓ మస్తానయ్య, డిజిటల్ అసిస్టెంట్ హర్షవర్ధన్ రెడ్డి, మహిళా పోలీస్, ఏఎన్ఎం, సర్వేయర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణాలను కాపాడుతుంది



రేపల్లె, మేజర్‌న్యూస్: రక్తదానం ఎందరో ప్రాణాలను కాపాడేందుకు అనునిత్యం ఉపయోగపడుతుందని బాపట్ల జిల్లా బ్రాంచ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ చైర్మన్ ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య అన్నారు. మంగళవారం కడప పెద్ద దర్గా 10వ పీఠాధిపతి హజరత్ ఖాజా సయ్యద్ షా అమీనుల్లా మొహమ్మద్ మహమ్మదుల్ హుస్సేని చిస్టివుల్ ఖాద్రీ వారి జన్మదినం సందర్భంగా రేపల్లె పరిసర ప్రాంతాల లోని ఆయన శిష్య బృందం ఎప్పటిలాగానే ఈ సంవత్సరం కూడా 30 మంది శిష్య బృందం రక్త దానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వసంతం మాట్లాడుతూ వీరిని ఆదర్శంగా తీసుకుని సమాజంలోని ప్రతి ఒక్కరు రక్తదానం కార్యక్రమాల్లో పాల్గొనాలని తద్వారా అవసరంలో ఉన్న వారిని ఆదుకోవాలని కోరారు.ఈ సందర్భంగా భక్త బృందం సభ్యులు మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకొనుట నిర్భాగ్యులకు ఆశ్రయము కల్పించుట సమాజంలో ఆధ్యాత్మికతతో కూడిన ప్రేమ తత్వాన్ని వ్యాప్తి చెందించుట గురువు బోధనలలో ముఖ్యమైనవి అందుమూలకంగా సాటి మనిషి ప్రాణాలను నిలబెట్టి జీవితాన్ని కొనసాగింపజేసే అత్యుత్తమ దానం రక్తదానమని అందుమూలకంగా ప్రతి సంవత్సరం కూడా తాము గురువు జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదానాన్ని చేస్తూ ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు అడుసు మల్లి ప్రభాకర్ రావు, సయ్యద్ కరీముల్లా,తెలుగుదేశం పార్టీ నాయకులు డొక్కు బుజ్జి, గురువు శిష్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు



రేపల్లె, మేజర్‌న్యూస్: భూ సమస్యలతో సతమతమవుతున్న రైతులకు రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు అన్నారు. మంగళవారం పోటు మేరక పంచాయతీ లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రామాంజనేయులు పాల్గొని మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజలకు సత్వర న్యాయం అందించే దిశగా రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేశారని కొనియాడారు. ప్రతి రైతు తన భూమిని సొంత కొడుకుతో సమానముగా చూసుకుంటారనే ఉద్దేశ్యముతో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు, వివాదాలు పరిష్కరించడమే ఆశయంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయటం అభినందని యమన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సూచనలు సలహాల మేరకు పంచాయతీకి సంబంధించిన భూ సమస్యలను సత్వరం పరిష్కరించి, ప్రజలకు అండగా నిలబడతామని వాగ్దానం చేశారు.మండల తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ భూ సమస్యలకు రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. భూ సమస్యలను ప్రతి ఒక్కరు రెవెన్యూ సదస్సులో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తహశీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ సభ్యులు రేపల్లె బసవన్నయ్య, ఆర్ఐ రాంబాబు, రైతులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాహితీ భారతి కవితల పోటీల విజేతలు వీరే

బాపట్ల మేజర్ న్యూస్: సాహితీ భారతి ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి కవితల పోటీలలో విజేతల పేర్లను సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ, కోశాధికారి ఆదం షఫీ మంగళవారం తెలియజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి: కాకర్ల మూడికి చెందిన బొల్లి ముంత శ్రీనివాసరావు రచించిన రైతన్న మేలుకో కవితకు ప్రథమ బహుమతి, విజయవాడకు చెందిన బుచ్చి తిరుపతిరావు రచించిన ఒక్క క్షణం కవితకు ద్వితీయ బహుమతి, మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ కు చెందిన శ్రీ వాణి రచించిన ఓ మానవుడా మేలుకో కవితకు తృతీయ బహుమతి లభించింది, ప్రత్యేక బహుమతులు పొందిన వారిలో వేటపాలెం చెందిన పల్లప్రోలు నాగ మనోహర్ లోహియా రచించిన మానవత్వం ఆరోగ్యం కవితకు ప్రత్యేక బహుమతి, కొలకలూరు కు చెందిన నూతక్కి పూర్ణాచారి రచించిన పక్షి విలాపం కవితకు ప్రత్యేక బహుమతి, బాపట్ల కు చెందిన మున్నం కిరణ్ రచించిన అంతిమయాత్ర కవితకు ప్రత్యేక బహుమతి, కరీంనగర్ కు చెందిన మున్నం మాలతి రాజేశ్వరరావు రచించిన కవితకు ప్రత్యేక బహుమతి లభించింది. జనవరి 25వ తేది జరిగే సాహితీ భారతి మహాసభలో విజేతలకు బహుమతులు అందించబడతాయి. అలాగే నిష్ణాతులైన రచయితలకు, సినీ నిర్మాతలకు ఘన సన్మానం జరుగుతుంది అని తెలియజేశారు సాహితీ భారతి ఉపాధ్యక్షులు మ.రి. మాల్యాద్రిరావు.

# పేదల ప్రభుత్వం కూటమి ప్రభుత్వం



రేపల్లె, మేజర్‌న్యూస్: పేద ప్రజలకు అన్ని విధాల కూటమి ప్రభుత్వం అండగా నిలబడుతుందని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు.మంగళవారం జనవరి 1వ తేదీ నూతన సంవత్సరం కావడంతో ఒకరోజు ముందుగానే డిసెంబర్ 31న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు రేపల్లె పట్టణ 2,3 వ వార్డులలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ పెన్షన్లు నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న ప్రతి ఒక్కరు ముందుగానే తీసుకుంటే వారి కుటుంబాలకు ఉపయోగపడతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో ఆలోచించి ఒకరోజు ముందుగానే అందించారని తద్వారా పెన్షన్ ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పేదలను అన్ని విధాల ఆదుకునేందుకు ప్రణాళికతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తద్వారా రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలే ప్రభుత్వ ధ్యేయమన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, జనసేన నాయకులు దేవగిరి శంకర్ , దేవగిరి రవి,దేవగిరి రంగా, మోర్ల పాములు, సచివాలయ సిబ్బంది, టీడీపీ - జనసేన - బీజేపీ పార్టీ ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ నగదు పంపిణీలో బాపట్లకు ఎనిమిదో స్థానం

బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదును ప్రతి లబ్ధిదారుడికి అందజేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదు పంపిణీ కార్యక్రమం మంగళవారం జిల్లా వ్యాప్తంగా కొనసాగింది. నియమితులైన మండల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు ఫోన్ లో మాట్లాడుతూ పింఛన్ సవ్యంగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకున్నారు. నగదు పంపిణీ జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో పర్యవేక్షించారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. 90.19 శాతంగా పింఛన్ పంపిణీ జరగడంతో బాపట్ల జిల్లా ఎనిమిదవ స్థానంలో నిలిచినట్లు కలెక్టర్ తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు: జీటీఆర్



హనుమంతుని పాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలోని హనుమంతుని పాడు క్లస్టర్ ఇంచార్జ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి హనుమంతుని పాడు మండల ప్రజలకు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మన డైనమిక్ లీడర్ సర్వేనోడు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మన కనిగిరిని అన్ని విధాల అభివృద్ధి చేసి రాబోయే రోజుల్లో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి నియోజకవర్గ ప్రజల మన్నులను పొందాలని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఆయన యందు ఉండాలని కోరుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## నూతన సంవత్సరం వెలుగు నింపాలి

-ఎంపీటీసీ సుబ్బారెడ్డి, ఎస్సీ యువ నాయకులు తిరుపాలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని హనుమంతుని పాడు ఎంపీటీసీ సభ్యులు ఉడుముల సుబ్బారెడ్డి ఎస్సీ యువ నాయకులు కత్తి తిరుపాలు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ 2025 ఏడాది మీ జీవితంలో వెలుగులు నింపే ప్రత్యేకమైన సంవత్సరంగా మారాలని కోరుకున్నారు మీకు మీ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. మన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అభివృద్ధికి మారుపేరు కనిగిరిని కనకగిరిగా మార్చే శక్తి మన ఉగ్రన్నకే ఉంది కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించాలని కోరుకుంటూ ప్రత్యేకమైన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## నల్లగుంట్ల, కొర్రప్రోలులో 'పొలం పిలుస్తుంది'



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లగుంట్ల, కొర్రప్రోలు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ గ్రామంలో సాగు చేసిన మిరప, పొగాకు, మిరప కళ్లలను సందర్శించి రైతులకు సూచనలు, సలహాలు చెప్పడం జరిగింది. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలైన ప్రధాన మంత్రి పసల్ బీమా పతకం, ఈ పంట నమోదు గురించి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, వీఏఏలు ఏ.ఈ.ఓ. చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు - ఎస్ఐ కె.నాగరాజు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: నూతన సంవత్సర వేడుకలు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు నూతన సంవత్సర సంబరాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్సై కె.మాధవరావు అన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకల పేరుతో అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు మద్యం సేవించి వాహనాలు నడిపిన, మద్యం మత్తులో అల్లర్లకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్ధరాత్రి ఆరుబయట వేడుకలకు అనుమతులు లేవు. సెక్షన్ 30 పోలీస్ యాక్ట్, సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉన్నందున బహిరంగ ప్రదేశాలలో ఐదుగురు అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుమ్మిగూడటం నిషేధం ఆరుబయట ప్రదేశాలలో డి.జె.లు, ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టంను మద్యం సేవించి రోడ్లపై వాహనములు నడుపరాదు, అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకొన బడును. గుంపులు, గుంపులుగా చేరి నడి రోడ్డుపై కేకులు కోసి అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవు అన్నారు

## నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలి: ఎస్సై



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాలలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలనీ, పెద్ద దోర్నాల ఎస్ఐ వి.మహేష్ తెలిపారు. ఎస్ఐ వి.మహేష్ మాట్లాడుతూ ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, గ్రామీణ ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని, అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలని కోరారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన నాయకులు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాల గ్రామంలోని గిరిజన స్టోర్ వార్డులోపేదలకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ సొమ్ము ఒకేసారి పెంచి అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని తెలుగుదేశం రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి బట్టు సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం ద్వారా నిరుపేద లబ్ధిదారులకు స్థానిక కూటమి నాయకులు ఎంపీటీవో ఎం.ఎం.నాసర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ శివ కోటేశ్వరరావు, సచివాలయం సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు. ఇంటి వద్దకే ఒకటో తేదీ అందించే పించను ఒకరోజు ముందే తెల్లవారుజామునే అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తున్నట్లు బట్టు సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డిఏ కూటమి జనసేన నాయకులు కేతి వెంకట మురళి, దేవయ్య, వేమ దాసయ్య, ఎస్కే మౌలాలి, షేక్ రఫీ, ఎస్కే బాషా, పటాన్ ఖాన్, జనసేన నాయకులు గుర్రాల ప్రసాద్, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు - కుందూరు నాగార్జున రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ప్రజలకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రింట్, మీడియా మిత్రులకు గిద్దలూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కుందూరు నాగార్జున రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ నూతన సంవత్సరం అందరి జీవితాలలో వెలుగులు నింపాలని, నియోజకవర్గంలో వ్యవసాయం, విద్యా, ఉపాధి రంగాల్లో అన్నీ వర్గాల వారు ముందడుగు వేయాలని ఆకాంక్షించారు.

# భూసమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతులకు సంభందించి భూసమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ప్రజలు, రైతులు రెవెన్యూ సదస్సులను ఉపయోగించుకోవాలని డిటి ధర్మతేజ, మాజీ ఎంపిపి తోడేటి పెదఅ ల్లూరయ్య అన్నారు. మంగళవారం మండలంలోని చెన్నపునాయునిపల్లె గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ పరిధిలో రైతుల భూసమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రైతులకు ప్రజలకు సంభందించి భూసమస్యలకు శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం మీభూమి మీహక్కుగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా రైతులు తమ సమస్యలకు సంభందించి సరైన పత్రాలు అందజేయాలని సక్రమంగా ఉన్న దరఖాస్తులు వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి ధర్మతేజ, మాజీ ఎంపిపి తోడేటి పెదఅల్లూరయ్య, సర్పంచ్ వైపి సుబ్బయ్య, దేవాదాయ సిబ్బంది డోలా శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది, పలువురు నాయకులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# టిడిపి శాశ్వతసభ్యత్వం తీసుకున్న చెరుకుపల్లె వెంకటరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో తెలుగుదేశం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ టిడిపి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్న మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన మండల తెలుగుయువత ప్రధానకార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి తెలుగుదేశం అధిష్ఠానం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదులో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో లక్ష రూపాయలు చెల్లించి టిడిపి శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. మంగళవారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు ఎమ్మెల్యే ఉగ్ర సమక్షంలో శాశ్వత సభ్యత్వాన్ని నమోదు చేసుకున్న వెంకటరెడ్డిని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నియోజకవర్గంలో తెలుగుదేశం కుటుంబసభ్యుల్లో ఆర్థికస్థోమత కలిగిన ప్రతిఒక్కరు శాశ్వత సభ్యత్వం తీసుకుని పార్టీఅభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న చెరుకుపల్లె వెంకటరెడ్డికి టీడీపీ తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తోడేటి పెదఅల్లూరయ్య, బొబ్బూరి రమేష్, సంగిశెట్టి శ్రీనివాస్, బత్తుల వెంకటాద్రి తదితరులు ఉన్నారు.

# మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



కురిచేడు, మేజర్‌న్యూస్: నూతన సంవత్సర జనవరి 2025 సమీపిస్తున్న వేళ సంతోషంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం అని తన శుభాకాంక్షలు మండల ప్రజలకు మంగళవారం ఎస్సై యం.శివ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కురిచేడు మండల పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేందుకు ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్రధానంగా డిసెంబర్ 31 రాత్రి జరుపుకునే వేడుకలు 12:30 గంటలలోపు ముగించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ వేడుకల వేళ యువకులు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుపడితే జరిమానాతో పాటు చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ శాఖ ఆదేశాలను పెడచెవిన పెట్టి చట్టాన్ని ఉల్లంఘించి వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై చట్టపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రహదారుల వెంబడి, వీధుల వెంట గుంపులుగా యువకులు ఉండరాదని తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల ప్రజలకు తెలుగుదేశం జనసేన బిజెపి కుటుంబ సభ్యులకు ప్రజాప్రతినిధులకు అధికారులకు ప్రతిఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య), ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు అన్నారు. నూతన సంవత్సరంలో సకాలంలో వర్షాలుపడి పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రతిఒక్కరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా ఉండాలని ఆర్థికంగా అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. అదేవిధంగా కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే ఉగ్ర నాయకత్వంలో నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని నియోజకవర్గ ప్రజలకు అవసరమైన అన్ని మౌళికవసతులు కల్పించేలా నూతన సంవత్సరం కలిసిరావాలని కోరుకుంటూ నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు బి.వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు అన్నారు.

# మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా మెండు



రేపల్లే, మేజర్‌న్యూస్: రేపల్లె బార్ అసోసియేషన్ కు చెందిన సీనియర్ న్యాయవాది మెండు వెంకట సుబ్బారావు రేపల్లె మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా నియమితులయ్యారు ఈ మేరకు మంగళవారం కౌన్సిల్ సమావేశంలో వైస్ చైర్మన్ విశ్వనాథ గుప్తా ఎంవి సుబ్బారావు పేరును ప్రతిపాదించగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. 2001 నుండి రేపల్లె బార్ అసోసియేషన్ నందు ఎం వి సుబ్బారావు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు . స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన న్యాయవాది సుబ్బారావు కు రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేసన వెంకట గోపాలరావు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అనగాని



రేపల్లే, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలతో పాటు విదేశాల్లో ఉంటోన్న తెలుగువారందరికీ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025వ సంవత్సరం మన జీవితాల్లో కొత్త స్ఫూర్తిని, లక్ష్యాలు, విజయాలను తీసుకురావాలని కోరారు. కొత్త సంవత్సరం అందరికీ అద్భుతంగా ఉండాలని ఆశలు, ఆనందం, విజయాలతో కొత్త ఏడాది నిండిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మంత్రి తెలిపారు. 2024వ సంవత్సరం కలిగించిన బాధలు, కష్టాలు, నష్టాలు అన్నిటినీ ఈ కొత్త సంవత్సరంలో అధిగమించి ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలను, ఆయురారోగ్యాలను, ఐశ్వర్యాలను, విజయాలను అందుకోవాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నానని మంత్రి అనగాని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సంవత్సరం క్యాలండర్ ఆవిష్కరణ



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణ తెలుగు యువత ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం ఆవిష్కరించారు. చిలకలూరిపేట లోని మంత్రి నివాసం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు యువత అధ్యక్షులు వడ్డవల్లి పూర్ణచంద్రరావు, క్లస్టర్ ఇంచార్జ్ కాకాని అశోక్, ధూళిపాళ్ల రాజేష్, గొట్టిముక్కల హరీష్, తదితరులు ఉన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు - జడ్పీటిసి గుంటక తిరుపతిరెడ్డి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: జిల్లా జడ్పీటిసిల సంఘం అధ్యక్షుడు వెలిగండ్ల జడ్పీటిసి గుంటక తిరుపతిరెడ్డి వెలిగండ్ల మండల వైయస్సార్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రజలం దరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరాన్ని ప్రజలందరూ సంతోషంగా ఆహ్వానించాలని, నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకోవాలని కొత్త సంవత్సరంలో ప్రజలందరూ వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సిరి సంపదలతో సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు తెలిపారు.

# మండల ప్రజలకు న్యూఇయర్ శుభాకాంక్షలు: ఎస్‌టిఆర్ మురహరి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల ప్రజలకు నాయకులకు అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో వర్షాలు సకాలంలో కురిసి పాడి పంటలు సమృద్ధిగా అభివృద్ధి చెంది ప్రతి ఒక్కరూ ఆనందంగా ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కనిగిరి ఎమ్మెల్యే కనిగిరి అభివృద్ధి ప్రదాత డైనమిక్ లీడర్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తూ పేద ప్రజల మన్నులను పొందుతూ సంక్షేమమే తమ లక్ష్యమంటూ అహర్నిశలు పనిచేస్తున్న మన ఎమ్మెల్యేకి ప్రత్యేకమైన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు
### - అప్పిశెట్టి ఉదయ శంకర్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రింట్, మీడియా మిత్రులకు గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ నూతన సంవత్సరం అందరి జీవితాలలో వెలుగులు నింపాలని, నియోజకవర్గంలో వ్యవసాయం, విద్యా, ఉపాధి రంగాల్లో అన్నీ వర్గాల వారు ముందడుగు వేయాలని ఆకాంక్షించారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు
### - పగడాల రంగస్వామి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రింట్ మరియు మీడియా మిత్రులకు గిద్దలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పగడాల రంగస్వామి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ నూతన సంవత్సరం అందరి జీవితాలలో వెలుగులు నింపాలని, నియోజకవర్గంలో వ్యవసాయం, విద్యా, ఉపాధి రంగాల్లో అన్నీ వర్గాల వారు ముందడుగు వేయాలని ఆకాంక్షించారు.

## న్యూఇయర్ భారీగా కేకుల విక్రయాలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామాల్లో 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ సన్నిద్ధమయ్యారు అందులో భాగంగా మండల కేంద్రమైన వెలిగండ్లలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుటకు యువకులు ఉత్సాహంగా కేకులు కొనుగోలు చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు సన్నిద్ధమైన భాగముగా కేకులు షాపులు బిజీగా మటన్ షాపులు చికెన్ షాపులు వద్ద జనం బారులు తీరారు. మొత్తం మీద నూతన సంవత్సరం మండలంలో తెలుగుదేశం పార్టీ గెలవడంతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయ కులు ఉత్సాహంగా కేకులు తీసుకెళ్లి శుభాకాంక్షలు తెలుపుటకు సన్నిద్ధమయ్యారు మొత్తంగా మండలంలో నూతన సంవత్సరానికి శుభాకాంక్షలు కొరకు ప్రతి ఒక్కరూ ఉత్తేజంగా ఉన్నారు, రైతులు ఈ సంవత్సరం కురిసిన వర్షాల వల్ల రైతులు కార్మికులు ఆనందంగా ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఐటిడి ఏపిఓ వెంకట శివప్రసాద్ ఆకస్మిక తనిఖీ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోనిప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలందించాలి. ఐటిడి ఏపిఓ వెంకట శివప్రసాద్ అన్నారు. సోమవారం. సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని వైద్యులకు సూచించారు. డెలివరీ. జనరల్ వార్డులలో తిరిగి ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రెగ్నెంట్ ఉమెన్స్ హాస్టల్ చెంచుల కోసంమేము 11.5 లక్షలు శాంక్షన్ చేసాం. అదేవిధంగా దాని పక్కన ఉన్న బర్త్ రీడింగ్ హోమ్స్ నాలుగున్నవి వాటికి రెండు లక్షలు పెట్టి రిపేర్ చేయిస్తాం. అటు పక్కనే ఉన్న గార్డెన్ కూడా నీటుగా రిపేర్ చేయించి చెంచులకు ఎటువంటి సమస్య లేకుండా చేస్తామన్నారు. చెంచు గర్భవతులు వచ్చిన వారికి ఎటువంటి సమస్య లేకుండా ప్రభుత్వం తరపున మేము చూసుకుంటాం అలాగే ఐటిడిఏ తరపున ఎటువంటి ప్రోత్సాహకాలు వచ్చిన వారికి అందిస్తామని తెలిపారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయున్ని సన్మానించిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని టిడిపి కార్యాలయంలో యుటిఎఫ్ టీచర్స్ యూనియన్ ఏర్పాటు చేసిన సమావేశానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై యూనియన్ డైరీ మరియు క్యాలెండర్లను ఆవిష్కరించారు. తదనంతరం పొదిలికొండ పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇటీవలే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందిన డాక్టర్ మొర్రి పిచ్చయ్యను అభినందించి తలపాగా తొడిగి, శాలువాతో, పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతం ఉపాధ్యాయునికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం చాలా గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ రమణారెడ్డి, సలహాదారులు జయ చంద్రారెడ్డి, గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సభ్యులు పాల్గొని అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్యను అభినందించారు.

## అక్రమ మద్యంపై జల్లెడ పట్టిన ప్రొబిషన్, ఎక్సైజ్ సిబ్బంది



బాపట్ల మేజర్ న్యూస్: ప్రొబీషన్, ఎక్సైజ్ ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు నూతన సంవత్సరం (2025) కొరకు అనుమతి పొంది యున్న రిసార్ట్స్ ను ఎస్ టి ఎఫ్ మంగళగిరి ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుబాబు అధ్వర్యంలో, బాపట్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సి.ఐ, ఎస్ టి ఎఫ్-మంగళగిరి సిబ్బంది, ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్-చీరాల సిబ్బందితో కలిసి సదరు రిసార్ట్స్ ను తనిఖీ చేశారు. తదుపరి, సదరు రిసార్ట్స్ యొక్క యజమానులకు, ప్రొహిబిషన్ %ం% ఎక్సైజ్ రూల్స్ కు లోబడే నూతన సంవత్సర వేడుకలు జరగాలని, ఇతర రాష్ట్రాల మధ్యాన్ని వారి యొక్క రిసార్ట్స్ లోనికి అనుమతించకూడదని, ఒకవేళ ఎవరైనా ఇతర రాష్ట్రాల మధ్యాన్ని కలిగి యున్న యెడల తక్షణమే స్టేషన్ కు సమాచారం ఇవ్వాలన్నారు. అలా జరగని యెడల సదరు రిసార్ట్స్, వాటి యజమానులపై కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. అదేవిధంగా, బాపట్ల ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న వివిధ రెస్టారెంట్లు, రిసార్ట్స్ ని కూడా తనిఖీ చేసి, ప్రొహిబిషన్ %ం% ఎక్సైజ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు వారి యొక్క రెస్టారెంట్లు/రిసార్ట్స్ ల నందు అనుమతింపరాదని సదరు యజమానులకు తెలియజేశారు. తదుపరి, వెదుల్లపల్లి చెక్ పోస్ట్ వద్ద రూట్ వాచ్ జరిపి, అనుమానిత వాహనములను తనిఖీ చేయగా, ఎటువంటి నేరములు కనుగొనలేదని తెలియజేశారు బాపట్ల రొబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గీతిక.

## ప్రజాప్రతినిధులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు




పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో మంగళవారం ఎస్సై సంపత్ కుమార్ మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా ఎటువంటి ర్యాలీలకు, డీజేలకు అనుమతి లేదు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, సౌండ్ బాక్సులతో నృత్యాలు చేసినా, చట్టరీత్యా చర్యలు తీసుకోనబడును. ప్రజలెవరు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ రోడ్లపైకి రాకూడదు డ్రంక్ అండ్ డ్రైవ్, స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కేసులు చేయబడును. మద్యం మత్తులో ఎవరైనా వాహనాలు నడిపితే వారిని అదుపులోకి తీసుకుని, చలనా విధించడంతోపాటు వాహనం సీజ్ చేసి లైసెన్సు రద్దు చేయబడును. తగిన జాగ్రత్తలు పాటించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంతత వాతావరణంలో నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. పాదాచారులకు, సామాన్య ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఆటంకాలు సృష్టించవద్దని తెలిపారు ఎవరైనా అతిగా ప్రవర్తిస్తే పుల్లలచెరువు పోలీసు శాఖను సంప్రదించాలని కోరారు. మండల ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

## అనురూప్ నోయల్‌ను అభినందించిన ఆనందబాబు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమూరు శాసనసభ్యులు,మాజీ మంత్రివర్యులు రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ నక్కా ఆనందబాబు గారు ఆయన క్యాంపు కార్యాలయం లో గుడిమెట్ల అనురూప్ నోయల్ ను అభినందించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనురూప్ ఈమధ్య కాలం లో ఒంగోలు లో జరిగిన పటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ మీట్ అండర్ 15 బాయ్స్ డబుల్స్ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రథమస్థానం,స్కూల్ గేమ్స్ లో తెనాలి నియోజకవర్గం లో ప్రథమస్థానం,అలాగే ఉమ్మడి గుంటూరు జిల్లానుండి రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న టీమ్ లో సభ్యుడు గా స్థానం సంపాదించటం జరిగిందని తాను సాధించిన విజయాలను తెలియ చేస్తూ ఇంకా క్రీడల్లో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించి అభినందించడం జరిగింది. అలాగే అనురూప్ ను అభినందించినవారిలో తెనాలి డి ఎస్ ఏ కోచ్ శీలం వినయ్,తెనాలి 1వ,2వ,పట్టణ సీఐ లు మల్లిఖార్జున రావు,రాములూ నాయక్ లు,సీనియర్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు డా ఉమాకాంత్, డా,,భరత్ లున్నారు.

## పెన్షన్లు పంపిణీలో ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పేదలకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ ఒకరోజు ముందే పెన్షన్ అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని యర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పేర్కొన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోని ఇశ్రాయేలు పేటలో ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం ద్వారా నిరుపేద లబ్ధిదారులకు ఎరిక్షన్ బాబు స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. మండల పరిధిలో గల అన్ని గ్రామాలకు సంబంధించి భరోసా పింఛన్ లబ్ధిదారులకు పంపిణీ జరుగుతున్నట్లు ఇంచార్జీ ఎరిక్షన్ బాబు వెల్లడించారు. ఇంటి వద్దకే ఒకరోజు ముందే తెల్లవారుజామునే అందిస్తూ ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, ఆయా గ్రామాల ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గడ్డం గోపి కృష్ణారెడ్డి కి నివాళులర్పించిన గాదె మధుసూదన్ రెడ్డి



పిట్లవానిపాలెం మేజర్ న్యూస్: మండల పరిధిలోని కొత్తపేటకు చెందిన గడ్డం గోపి కృష్ణారెడ్డి ది.30-12-2024 రాత్రి 7 గంటల సమయంలో గుంటూరు విజయవాడ హైవే లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించినారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదన రెడ్డి.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు
### - ముత్యాల భారతినారాయణరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: నియోజకవర్గ, మండల ప్రజలకు నాయకులకు వైసిపి అభిమానులకు అయ్యలూరి వారి పల్లె పంచాయతీ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతు న్నట్లు అయ్యలూరివారిపల్లె సర్పంచ్ ముత్యాల భారతినారాయణరెడ్డి తెలి పారు. నూతన సంవత్సరంలో ప్రజలు ప్రతిఒక్కరు సిరి సంపదలు కలిగి పాడిపంటలతో ప్రశాంతంగా ఆనందంగా గడపాలని కోరుకుంటూ నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలుపుతు న్నట్లు ముత్యాల భారతినారాయణరెడ్డి అన్నారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
### - మాజీ ఏపీఐఐసి చైర్మన్ జంకె



మార్కాపురం, మేజర్‌న్యూస్: నూతన సంవత్సర శుభారంభం సందర్భంగా ప్రకాశం జిల్లా ప్రజలకు,ముఖ్యంగా మార్కాపురం నియోజకవర్గ ప్రజలకు మాజీ ఏపిఐఐసి చైర్మన్,మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఆంగ్ల సంవత్సరంలో రాష్ట్ర పౌరులందరూ శాంతి, శ్రేయస్సు, ఉల్లాసం, సంతోషాలతో విలిసిల్లాలని కోరుకుంటున్నానని జంకె వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఉజ్వల భవిష్యత్, కొత్త అవకాశాను అన్వేషించడానికి, నూతన లక్ష్యాలను సాధించడానికి నూతన సంవత్సరం ప్రేరణనిస్తుందని ఆయన అన్నారు.

## నూతన సంవత్సరాది వేడుకలకు సర్వం సిద్ధం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరాది వేడు కలకు సర్వం సిద్ధమయ్యాయి.ఓవైపు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు మరోవైపు వ్యాపార వర్గాలు నూతన సంవత్సరం వేడుకలకు మంగళవారం సాయంత్రా నికే అన్ని ఏర్పాట్లు చేసుకున్నాయి. రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్త లకు తమ నియోజకవర్గ నేతలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఒక రోజు ముందే ఫ్లెక్సీలు వేశారు.ఉలవపాడు పాత బస్టాండ్ సెంటర్లో తెలుగు దేశం పార్టీ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలతో నిండి పోయింది. ఉలవపాడులోని కొన్ని వ్యాపార దుకాణాలను నూతన సంవ త్సర వేడుకలు కోసం బుధవారం సాయ ంత్రానికే విద్యుత్ దీపాలంకరణ చేశారు. ఇక యువకులు బుధవారం సాయంత్రం నుంచే నూతన సంవత్సర హడావుడి ప్రారంభించారు. మందు విందులతో నూతన సంవత్సరం స్వాగతం చెప్పడా నికి యువకులు సిద్ధమయ్యారు. దీంతో బుధవారం సాయంత్రం నుంచి ఉలవ పాడులోని మద్యం దుకాణాలు కొను గోలు దారులతో కిక్కిరిసి పోయాయి. మరోవైపు మాంసం దుకాణాల్లో రాత్రి 7 గంటల నుంచి విక్రయాలు ప్రారంభిం చారు. మందు బాబులను అదుపు చేయడానికి స్థానిక ఎస్ఐ కె.అంకమ్మ తమ సిబ్బందితో రాత్రి 7 గంటల నుంచి రహదారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ నిఘాను ప్రారంభించారు.

## విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పంపిణీ



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని మల్లంపేట గ్రామంలో బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి ట్రస్ట్ ద్వార అందించిన ఆల్ ఇన్ వన్ పుస్తకాలను వైఎస్ఆర్‌సీపీ నాయకులు కాలూరి రమణయ్య గ్రామ నాయకుల ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి ట్రస్ట్ ద్వార ప్రతి సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తూ వారి విద్యాభివృదికి వారి ఎదుగుదలకు సహకరిస్తున్న బూచేపల్లి కుటుంబానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మా ఆది నారాయణ దూదేకుల ఇస్మాయిల్, యరగొర్ల బాలక్రిష్ణ, మూడమంచు చిన్న ముసలయ్య, ఉప సర్పంచ్ చింతగుంట్ల నాగార్జున, గద్ద నాగరాజు, చింతగుంట్ల యోబు, చింతగుంట్ల స్వామిదాసు పాల్గొన్నారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు - మాజీ ఎమ్మెల్యే అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ అన్నా రాంబాబు రాష్ట్ర, నియోజకవర్గంలోని ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ 2025లో ప్రతి ఇంటా సుఖ శాంతులు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సంవత్సరం ప్రతి ఇంట్లో ఆనందం నింపాలని, ఆరోగ్యం అందించాలని ఇంకా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క కుటుంబంలో ప్రతి ఒక్కరికీ దైవానుగ్రహం సంపూర్ణంగా లభించాలని అన్నా రాంబాబు తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- జనసేన నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్**



మార్కాపురం, మేజర్‌న్యూస్: 2025 నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద యం 7:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాల యం నందు ఇమ్మడి కాశీనాథ్ ప్రజలకు అందుబాటులో ఉండునని తెలిపారు.

## యువనేత కార్తీక్ న్యూఇయర్ శుభాకాంక్షలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సి.ఎస్.పురం పంచాయతీ అదేవిధంగా మండల ప్రజలకు టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు సి.ఎస్.పురం పంచాయతీ వార్డుమెంబర్, టీడీపీ యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు ఒకప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరంలో రాష్ట్రప్రజలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని అదేవిధంగా డైనమిక్ శాసనసభ్యులు,కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటూ ప్రజలకు న్యూఇయర్ శుభాకాంక్షలు మన్నేపల్లి కార్తీక్ నాయుడు తెలిపారు.

## ముందురోజే పెన్షన్ పంపిణీ ఘనత కూటమి ప్రభుత్వానిదే

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఒకటో తేదీ కన్నా ముందే పెన్షన్లు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి అన్నారు.కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం గ్రామంలో వృద్ధులు, వికలాంగులు,వితంతువులకు పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ఉదయం నుంచే నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చీరాల శ్రీనివాసరెడ్డి,వార్డు మెంబర్ ఎట్రా నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పిట్టలవానిపాలెం, అమర్తలూరు మండలంలోని విద్యా శాఖ అధికారిగా విధులు నిర్వహించిన ఉయ్యూరు వెంకటేశ్వరరావు మంగళవారం పదవి విరమణ వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు.నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ గత 38 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఎందరో విద్యార్థిని విద్యార్థుల జీవితాల వెలుగులు నింపి బంగారు బాటలు వేశారని అన్నారు. వారి దంపతులకు శాలువాతో ఘనంగా సత్కరించారు ఎమ్మెల్యే. ఈ సందర్భంగా తల్లిదండ్రులు పలువురు నాయకులు, ఉన్నతాధికారుల మన్ననలు పొంది కుటుంబ, సమాజ శ్రేయస్సుకై అహర్నిశలు శ్రమించిన మండల విద్యాశాఖ అధికారి ఉయ్యూరు వెంకటేశ్వ



రరావు కు పలువురు పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొని పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

# పెన్షన్లు పంపిణీలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమాన్ని ఎమ్యెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంగళవారం ఉదయం ప్రారంభించారు. అధికారులతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. పెన్షన్లు సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఎమ్యెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మానిఫెస్టోలో చెప్పిన విధంగా పెన్షన్లు పెంచి ఇస్తున్నారని తెలిపారు. సెలవు దినాల్లో పెన్షన్ దారులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు 1వ తేదీ ముందు రోజే తెల్లవారు జామునుండే సకాలంలో పెన్షన్లు ఇస్తున్నారని లబ్ధిదారులు



సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఎమ్యెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడిపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకటరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# ఖాజీ పాలెంలో పింఛన్ అందజేసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఖాజీపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసిన బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు జనవరి 1వ తేదీ నూతన సంవత్సరం కావడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందు 31వ తేదీన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల లోపు అధికార యంత్రంగంతో కలిసి గ్రామ పంచాయతీలలో పంచాయతీ ప్రెసిడెంట్లు ఇంటింటికి తిరిగి పెన్షన్లు అధికార యంత్రాంగం తో కలిసి పంపిణీ చేశారని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల



నియోజకవర్గ పరిశీలకులు బొంతు సాంబిరెడ్డి ,జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, పిట్టలవానిపాలెం బీజేపి నాయకులు రామకృష్ణ, శ్రీనివాసరాజు, ఖాజీపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ దండు శ్రీనివాసరాజు ,కృష్ణ ముర్తి, వెంకటపతి రాజు, తెలుగుదేశం జనసేన బీజేపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దశ దినకర్మలో మాదాసి వెంకయ్య



కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని మిట్టపాలెం గ్రామంలో మంగళవారం నాడు కీ.శే మండవ రమణయ్య దశదినకర్మకు వైకాపా కొండేపి నియోజకవర్గ సమన్వయకర్త పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ మాదాసి వెంకయ్య హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మండవ మాలకొండయ్య వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్థలో తొలగించిన వారి పేర్లు తెలపండి: ఐ పి ఆర్

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలోని అక్రిడేషన్ కలిగిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారు 2023-2024 సంవత్సరాలకు గాను జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ జారీ చేసిన మీడియా అక్రిడిటేషన్ కార్డుల కాల పరిమితి తేది 31.12.2024 తో ముగియనున్న సందర్భంగ ఈ కార్డుల వాలిడిటీని 28.02.2025 వరకు పొడిగించినందున, 2023-2024 కాలానికి మీ సంస్థలో అక్రిడిటేషన్ కార్డులు జారీ అయిన వారిలో మీ సంస్థ నుండి తొలగించబడిన జర్నలిస్టు లేదా వైదొలగిన వారు, దివంగతులు అయిన వారి వివరాలు తేది. 3.1.2025 లోపు లేఖ ద్వారా తెలియజేయాలని కోరారు. మీ నుండి ఎటువంటి లేఖ అందని ఎడల మీ మీడియా సంస్థకు జారీ చేసిన అక్రిడిటేషన్లలో ఎటువంటి మార్పులు లేనట్లుగా పరిగణించి పొడిగింపుకు ప్రతిపాదించడం జరుగుతుంది. కేవలం అక్రిడిటేషన్ల నిలిపివేత/తొలగింపు మాత్రమే పొడిగింపు జాబితాలో చేపట్టడం జరుగుతుందని, వారి స్థానం లో కొత్త వారికి అవకాశం లేదని తెలియజేశారు.

# నేరాలు తగ్గి.... సైబర్ క్రైమ్ పెరిగి : ఎస్పి తుషార్ డూడి

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా వ్యాప్తంగా 2024లో నేరాలు దగ్గు ముఖం పట్టాయని జిల్లా ఎస్పీ తుషార్ డూడి చెప్పారు. గత ఏడాదితో పోలిస్తే సైబర్ క్రైమ్ కేసులు పెరిగాయని గణంకాలతో పోలిస్తే 73% గా నమోదైనట్లు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా ఎస్పి క్యాంప్ కార్యాలయంలో వార్షిక నేర నివేదికను వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా మహిళా మీకోసం కార్యక్రమం ద్వారా 38 కాల్స్ ను అందుకున్నట్టు చెప్పారు. అందుకోవడం తోపాటు 55 సార్లు కాటన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ దృష్టిలో పెట్టుకుని 53 ప్రత్యేక డ్రైవులు నిర్వహించామని అన్నారు. నాలుగు పీడీ చట్టం ప్రతిపాదనలు రాగా ఒకటి మాత్రం బహిష్కరణ జరిగిందని అందుకు సంబంధించిన ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ కు పంపబడ్డాయన్నారు. జిల్లా వ్యాప్తంగా పి జి ఆర్ ఎస్ ద్వారా వచ్చిన 2040 అర్జీల్లో ఇప్పటికే 1782 పరిష్కరించడం జరిగిందన్నారు. జిల్లాలో భద్రత పెంపుదలకు 817 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. 2024లో 531 మంది మహిళలపై నేరాలు జరిగినట్టు నివేదికలో రాగా 2023 తో పోలిస్తే 19 శాతం నేరాలు తగ్గాయి అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో 15.81 శాతం తగ్గుదల నమోదయింది అన్నారు. ఆస్తి సంబంధిత నేరాలు 13.5% గా తగ్గుదల నమోదు అయిందన్నారు. ప్రత్యేకించి చీరాల, వేమూరు, నియోజకవర్గాల్లో నమోదైన కేసుల్లో పోలీస్ సిబ్బంది ఉత్తమ ప్రతిభ కనబరిచి సకాలంలో పరిష్కరించారు అన్నారు. కార్తీక పౌర్ణమి కోసం పర్యాటకుల భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని డ్రోన్ల వ్యవస్థతో ఎప్పటికప్పుడు గస్తీ నిర్వహించి విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ సమావేశంలో ఎస్పి విట్టలేశ్వర్, బాపట్ల, రేపల్లె, చీరాల డీఎస్పీలు, సిసిఎస్ డిఎస్పి పలు విభాగాల పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు విద్యార్థులతో కుటుంబ సమేతంగా కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి విద్యార్థులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మమేకమై కేక్ కట్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు విద్యార్థులతో కలిసి జరుపుకో వడము చాలా ఆనందంగా ఉందని మనసుకు ఆహ్లా దకరంగా ఉందని ఆయన అన్నారు. చిన్న పిల్లల మధ్య చిరునవ్వుల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆహ్లాదకరమైన సాయంత్రం మనసుకు ఉల్లాసం కలిగిస్తుందని ఆయన సందర్భంగా పిల్లలకు తెలియజేశారు. విద్య అనేది





మనసులో సమాజంలో చీకటిని ప్రారదోలి కుటుంబాలను అభివృద్ధి వైపు నడిపి స్తుందని ఆయన అన్నారు. చిన్నప్పటినుండి చదువు పట్ల పోటీ తత్వం అలవర్చుకోవాలని ఆయన అన్నారు. తాను ఒక 100 కుటుంబాలు ఉన్న చిన్న గ్రామంలో పెరిగానని 8వ తరగతి నుండి కూడా ఫస్ట్ ర్యాంక్ సాధించడం తనకు అరుదైన గౌరవం ఇచ్చిందని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. పోలీస్ శాఖ ద్వారా రాష్ట్ర స్థాయి అవార్డును అందుకు న్నానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా సమా చార పౌర సంబంధాల శాఖ అధికారి కె. సుభాషిణి, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ భవానీ దేవి, తహసిల్దార్ షాలీమా పాల్గొన్నారు.

## చేయూత మిత్ర మండలి టాలెంట్ టెస్ట్ విజేతలకు అభినందనలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నారెడ్డి పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులను మండల స్థాయి టాలెంట్ టెస్ట్ విజేతలను అభినందించిన చెన్నారెడ్డిపల్లి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు చేయూత మిత్ర మండలి బేస్తవారిపేట వారి ఆధ్వర్యంలో మూడు మండలాల స్థాయిలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో మండల స్థాయిలో ద్వితీయ స్థానం చెన్నారెడ్డి పల్లి హైస్కూల్‌కు చెందిన కె.శశిప్రియ, తృతీయ స్థానం సాధించిన పేరం గణేష్ కుమార్, గోగిరెడ్డి వెంకట లీలను స్థానిక చెన్నారెడ్డి పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి శేఖర్ రెడ్డి, కిషోర్, శంకర్ రెడ్డి, సుజాత, హేమలత, శోభారాణి, అచ్చయ్య, బ్రహ్మాచారి తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

**– పువ్వాడి వెంకటేశ్వర్లు –**



పామూరు, మేజర్‌న్యూస్: 2025 నూతన సంవత్సరం మండల ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు. మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## భైరవకోనలో కనిగిరి డియస్పీ ప్రత్యేక పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో మంగళవారం కనిగిరి డియస్పీ యం.మహేశ్వరరావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డియస్పీ ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీత్రిముఖ దుర్గభర్గులేశ్వరస్వామి కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అర్చకులు డియస్పీ మహేశ్వరరావును దేవస్థానం శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించి భైరవకోన చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో డియస్పీ మహేశ్వరరావు వెంట యస్ఐ ఆర్.సుమన్, సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్యేకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్



కనిగిరి,మేజర్‌న్యూస్:కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మర్యాదపూర్వకంగా మంగళవారం కలిసి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యేకు పూల బొకే డైరీ అందజేసి శాలువాతో సత్కరించారు. కనిగిరి నియోజక వర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని ప్రజల నుండి ప్రేమాభిమానాలు, మన్ననలు పొందాలని అందులకు దేవుడు వారికి అన్ని విధాల అవకాశాలు కల్పింపచేయాలని ఆయన ఆకాంక్షించారు.

# వాడి వేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

### కమిషనర్, సిబ్బందిపై విరుచుకుపడ్డ కౌన్సిలర్లు-అజెండాను నిరాకరించిను కౌన్సిలర్లు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పరిపాలనలో పాలక వర్గాన్ని పట్టించుకోకుండా బయట వ్యక్తుల ప్రమేయంతో చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బందిపై కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాడి వేడిగా జరిగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి అధ్య క్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. మున్సిపల్ పాలకవర్గ సభ్యులు అంటే ఏ మాత్రం ఖాతరు చేయటం లేదని, గౌరవించడం లేదని వాళ్ల వాళ్ల వార్డులలో పనులకు ప్రాధాన్యత ఇవ్వటం లేదని, ఏకపక్షంగా ముందుకు వెళితే పరిపాలన ఎలా సాగుద్దని మున్సిపల్ కౌన్సిలర్లు తప్పేట బాబురావు, వెంకట్రావు శేషాద్రి మరియు మేకల సులోచన గంగిరెడ్డి ఇందిర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది కార్మికులను ఎందుకు జీతాలు ఆపారని, జీతాలు ఎందుకు కొట్టలేదని, మేము దిగిపోయేదాకా వారిని కొనసాగించాలని కౌన్సిలర్లు పట్టుబట్టారు. వాటర్ ప్లాంట్ సీజ్ విషయమై కౌన్సిలర్లు ప్రశ్నించగా.. కమిషనర్ సమాధానం ఇస్తూ కరెంట్ బిల్లు కట్టకపోవడంతో సీజ్ చేయడం జరిగింది అన్నారు. అజెండాలో పొందుపరిచిన అంశాలను చదువుతుండగా వాటిని నిరాకరిస్తూ కౌన్సిలర్లు బయటికి వెళ్లిపోయారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య, మేనేజర్ పోతురాజు, శానిటేరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాసును అభినందించిన ఎమ్మెల్యే కందుల




పొదిలి, మేజర్‌న్యూస్: కాసు చారిటబుల్ ట్రస్టు స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యన్ ఆర్ఐ కాసు వెంకటేశ్వరరెడ్డి అభినందనీయుడని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కందులను కాసువెంకటేశ్వరరెడ్డి కలిసి కాసు చారిటబుల్ ట్రస్టు తరపున చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. పొదిలి మానవత స్వచ్చంద సేవా సంస్థకు 6 లక్షలు విలువ చేసే 3 సెంట్ల భూమిని విరాళంగా ఇచ్చారు. అలాగే వెలుగొండరాయుడుపల్లి నూతన రామాలయం నిర్మాణానికి ఒక లక్షా 11 వేల రూపాయలు అందజేశారు. అంతే కాకుండా వెంగలపల్లిలో నూతన ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఒక లక్షా రూపాయలను, గొట్లగట్టు కేజీబీవీ పాఠశాల లో 15 వేలు విలువ చేసే పలువురు దేశభక్తి నాయకుల ఫోటోలు అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ కాసు చారిటబుల్ ట్రస్టు తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలవాలని కోరుతూ కాసును ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించే దిశలో సూర్య దినపత్రిక ముందుంది

### నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





పొదిలి, మేజర్‌న్యూస్: నిజాలను నిర్భయంగా బయటకు తీస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశలో నేటి దినపత్రిక సూర్య ముందుందని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక విశ్వనాథపురంలో ఆయన నేటి దినపత్రిక సూర్య 2025 క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కందులకు, సీఐ టి.వెంకటేశ్వర్లులకు సూర్య ఆర్సి ఇన్చార్జి ముల్లా బడే పూలమాల వేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, రాష్ట్ర రైతు సంఘ నాయకులు ఆవులూరి ఎలమంద, ఎర్రంరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా మైనార్టీ సెల్ షేక్ రసూల్, మండల టిడిపి అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుదుస్, మండల తెలుగు యువత పొపురి నరేష్ బాబు, మాజీ వార్డు సభ్యులు మీగడ ఈశ్వర్ రెడ్డి, మాజి శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి షేక్ ఇమాంస, తానికొండ వెంకట్రావు, షేక్ యాసిన్, ముల్లా బుచ్చిబాబు, రోళ్ల శీను, వీరిశెట్టి సురేష్, షేక్ ఖాదర్ వలీ,టీడీపీ మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## దేకనకొండలో 'పొలం పిలుస్తుంది'

కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని దేకన కొండ గ్రామ సచివాలయ రైతు సేవా కేంద్రం పెద్దవరం గ్రామ సచివాలయ రైతు సేవా కేంద్రం రైతులతో పొలం పిలుస్తోంది కార్యక్రమంను మంగళవారం మండల వ్యవసాయాధికారి మధు బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ముందుగా రైతులు పొలాలు పరిశీలించి, తదుపరి గ్రామ సభను నిర్వహించి రైతుల పంటలలో పరిశీలించిన పురుగులు, వాటి వలన పంటలో ఏర్పడిన తెగుళ్ల నివారణకు సంబందించిన సమాచారంను రైతులకు తెలియచేయడం జరిగింది. మండల వ్యవసాయధికారి మాట్లాడుతూ ప్రస్తుతం, పొగాకు, కంది, వరి పంటలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు, సస్య రక్షణ చర్యలను గ్రామ రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో షేక్, అమరుద్దీన్ దేకనకొండ, సౌమ్య లత, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామల రైతులు పాల్గొన్నారు.



## బదిరుల పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎస్ కే ఆర్ బదిరుల ఆశ్రమ పాఠశాలలో శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ మరియు అభయ సేవ ఫౌండేషన్ సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు డా.మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ పండ్లు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎస్ కె ఆర్ బదిరుల పాఠశాల కరస్పాండెంట్ ఎస్ అంజిరెడ్డి మాట్లాడారు. అనంతరం హాస్పిటల్స్ లోని రోగులకు,వృద్ధులకు దాదాపు 300 మంది పేదవారికి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ అంజి రెడ్డి, సుబ్బారెడ్డి, ఐ గీత, ఎస్ బాలగంగాధర్ రావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పేదల సామాజిక భద్రతకు ఎన్టీఆర్ భరోసా

### టిడిపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కె కరుణాకర్‌రెడ్డి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పేదల సామాజిక భద్రత కల్పించి ఆర్థికంగా చేయూత ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకాన్ని అమలు చేస్తుందని, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జనవరి 1వ తేదీకి ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లబ్ధిదారులకు అందిస్తున్నామని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కే.కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చీమకుర్తి మండలంలోని పి నాయుడు పాలెం గ్రామపంచాయతీ లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెన్షన్ ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఏడుకొండలు, పంచాయతీ కార్యదర్శి పి.శంకర్, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ అధ్యక్షుడిగా నాగేశ్వరావు ఏకగ్రీవం



కురిచేడు, మేజర్‌న్యూస్:మండల బిజెపి అధ్యక్షుడిగా కురంగి నాగేశ్వరావును ఆ పార్టీ మండల నాయకులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దర్శి రోడ్‌లోని పెట్రోల్ బంక్ ఆవరణలో బిజెపి నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి బిజెపి పార్టీకి సంబంధించిన రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరై ఎన్నిక నిర్వహించారు. బిజెపి మండల నాయకులు అందరూ కలిసి కురంగి నాగేశ్వరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆ పార్టీ రిటర్నింగ్ అధికారి మాడపాకుల శ్రీనివాసరావు నియమాకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిరసనగండ్ల శ్రీనివాసరావు, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు ఉన్నం శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుకట్ల నాగేశ్వరరావు, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి జె.ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు తిండి నారాయణరెడ్డి, కురిచేడు మండల బూత్ స్థాయి కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాని కుటుంబంలో ఆనందం

**సంక్షేమం, అభివృద్ధి టిడిపికి రెండు కళ్ళు**
**నూతన సంవత్సర ఆనందాన్ని ముందుగా అందించిన చంద్రబాబు**
**టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికి సంక్షేమం, అభివృద్ధిని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్నాడని, అభివృద్ధి, సంక్షేమం టిడిపికి రెండు కళ్ళు అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని పసుపు గల్లు గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొని పేదలకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకునే క్రమంలో భాగంగా నూతన సంవత్సరం ఒకరోజు ముందుగా ప్రతి పేదవాడు ఆనందంగా ఉండాలని సంకల్పంతో మనం ఈరోజు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంచుతుంటే వారిలో కనిపిస్తున్న ఆనందం మన ప్రభుత్వానికి ఆశీర్వాదంగా ఉంది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఏడు నెలల కాలంలో క్రమం తప్పకుండా పెన్షన్లను పంపిణీ చేస్తున్న మాట పైన నిలబడే ప్రభుత్వం మనకూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళ వలె చూస్తూ సంక్షోభం నుండి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, యువనేత ఐటీశాఖ మాత్యులు లోకేష్ ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణానికి నిరంతరం పాటుపడుతున్నారు. మనం దర్శి ప్రాంతంలో కూడా అనేక అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళుతూ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్న ఘనత మన ప్రభుత్వానిది అన్నారు. ఇలా కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ ముందుకు వెళుతున్న ప్రభుత్వాన్ని ఆదరించండి అభిమానించండి ఆశీర్వదించండి అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో టిడిపి సీనియర్ నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పసుపుగల్లు లో తెలుగు తమ్ముళ్లు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి అడ్వాన్స్ నూతన సంవత్సర - సంక్రాతి శుభాకాంక్షలును దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితెలిపారు.

## కొత్త ఏడాదిలో ప్రజలందరి కలలు నెరవేరాలి, సంతోషాలు నిండాలి

**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దర్శి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**



దర్శి, మేజర్‌న్యూస్: కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరి కలలు నెరవేరి, ప్రతి ఇంటా సంతోషాలు నిండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితెలిపారు. 2025 అందరికీ ఆనందం, మంచి ఆరోగ్యం, సుఖ, శాంతులు, సమృద్ధిలు అందించాలన్నదే తన నూతన సంవత్సర శుభాకాంక్షలుగా పేర్కొన్నారు. నవ్యాంధ్ర నిర్మాణ శ్రామికుడు సీఎం చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రాభివృద్ధి కోసం అందరు కలిసి కట్టుగా పనిచేద్దామని మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబుది, తనది ఒకటే లక్ష్యమని, పంట పొలాలు పచ్చగా ఉండాలి, ప్రతి ఒక్కరు ఆనందం, ఆరోగ్యాలతో ఉండాలన్నారు.

## వడ్డెర ఉద్యోగుల సంక్షేమ సంఘం న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా వడ్డెర ఉద్యోగుల సంక్షేమ సంఘం 2025వ సంవత్సర నూతన క్యాలెండర్‌ను ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగినది. వడ్డెర ఉద్యోగుల సంఘానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వడ్డెర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.రవికుమార్, కార్యనిర్వాక అధ్యక్షులు దేరంగుల వెంకటేశ్వర్లు, గుంజి రాంబాబు, చల్లా రవి, తమ్మిశెట్టి చిన్నయ్య, మహిళా అధ్యక్షురాలు తన్నీరు సుజాత, గుంజి రవితేజ, తమ్మిశెట్టి శివతేజ, పల్లపు శేషు, కుంచాల రాంబాబు, చల్లా శ్రీనివాస్, దేరంగుల నరసింహమూర్తి పాల్గొన్నారు.

## కమిషనర్‌కు చైర్మన్ జంజనం వినతి



చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం సోమవారం రసాభాసగా మారింది.పట్టణంలోని డ్రైనేజీ మురుగు కాల్వ పూడికలు సరిగ్గా తీయడంలేదంటూ వైసీపీ కౌన్సిలర్ రాములు ఆరోపించడంతో ఎమ్మెల్యే కొండయ్య సారథ్యంలో డ్రైనేజి పనులు అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతుంటే ఓర్చుకోలేని వైసీపీ కౌన్సిలర్లు తమ ఉనికిని కాపాడుకోవడానికి ఎదో అర్థం లేని ఆరోపణ లు చేస్తున్నారని టిడిపి కౌన్సిలర్ సత్యానందం ధీటుగా సమాధానం చెప్పారు. దీంతో టిడిపి, వైసిపి కౌన్సిలర్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఇరుపార్టీల కౌన్సిలర్ల వినే పరిస్థితి లేకపోవటంతో సభను చైర్మన్ శ్రీనివాసరావు అర్థాంతరంగా వాయిదా వేసి సభ నుండి వెళ్లిపోయారు. తనను టిడిపి కౌన్సిలర్ సత్యానందం అగౌరవంగా మాట్లాడారని తక్షణమే కౌన్సిల్ నుండి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని చైర్మన్ శ్రీనివాసరావు కమిషనర్ అబ్దుల్ రషీద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్‌లో పందిళ్లపల్లి జెడ్‌పి హైస్కూల్ ప్రథమస్థానం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ కొత్తపేటలో మండల విద్యా శాఖాధికారి జె.వి.సుబ్బయ్య, కొత్తపేట హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గుమ్మా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం వేటపాలెం మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించబడింది. ఈ సైన్స్ ఫెయిర్‌లో మండలంలోని 8 హైస్కూల్స్ టీచర్ విభాగంలోనూ, గ్రూపు విభాగంలోనూ, వ్యక్తిగత విభాగంలోనూ మొత్తం 37 ప్రదర్శనలతో పోటీ పడటం జరిగింది. ఈ పోటీలలో పందిళ్ళపల్లి హైస్కూల్ అన్ని విభాగాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. టీచర్ విభాగంలో పందిళ్ళపల్లి హైస్కూల్‌కు చెందిన బత్తుల నీలిమ టీచర్ ప్రథమ స్థానం పొందగా, గ్రూపు విభాగంలో ఏడవ తరగతి చెందిన భరత్ బాలాజీ, జాన్ వెస్లీ, అభిరామ్, శ్రీరామ్ ప్రథమ స్థానం పొందారు. విద్యార్థి వ్యక్తిగత విభాగంలో ఏడవ తరగతికి చెందిన పృధివి షణ్ముఖేశ్వర్ ప్రథమ స్థానం పొందారు. న్యాయ నిర్ణేతలుగా పందిళ్ళపల్లి హైస్కూల్‌కు చెందిన బయాలజీ టీచర్ సి.హెచ్.భవాని కొత్తపేట హైస్కూల్‌కు చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు కోటేశ్వరి వ్యవహరించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారు తరువాత జనవరి రెండవ తారీఖున బాపట్లలో జరిగే జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా పందిళ్ళపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మెడ బలిమి శేఖర రావు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు విజేతలకు అభినందనలు తెలియజేశారు.

## మాజీ ఎమ్మెల్యే ఉడుములకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపిన కొనకనమిట్ల నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి జన్మదిన వేడుకలు ఆయన గృహంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళి కృష్ణ, సింగల్ విండో అధ్యక్షులు కామసాని వెంకటేశ్వర్లు రెడ్డి, మండల సచివాలయం కన్వీనర్ ఎస్.వెంకట రెడ్డి, జిల్లా కార్యదర్శి ఏలూరి సంజీవ రెడ్డి , ఎంపీటీసీ సభ్యుడు దిబ్బ రెడ్డి, వెన్న శ్రీరామ్ రెడ్డి, బ్రహ్మారెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలు సృజనాత్మకతను వెలికి తీస్తాయి

**మండల విద్యాశాఖ అధికారి టి.తులసి కుమారి పద్మావతి**



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: విద్యార్థుల్లో సృజనాత్మకతను వైజ్ఞానిక ప్రదర్శనలు వెలిగితీస్తాయని మండల విద్యాశాఖ అధికారి టి.తులసి కుమారి పద్మావతి అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అబ్దుల్ కలాం వైజ్ఞానిక ప్రాంగణంలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి, తులసి కుమారి, పద్మావతి, హెచ్ఎం ఎం. శ్రీదేవి వైజ్ఞానిక ప్రదర్శనను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికి తీస్తాయన్నారు. మండలంలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఒక కేజీబీవీ లోని విద్యార్థిని విద్యార్థులు 30 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఇండివిడ్యువల్ 11, గ్రూప్ 17, ఉపాధ్యాయ తరుపున రెండు ఎగ్జిబిట్లను ప్రదర్శించడం జరిగింది.

ఉపాధ్యాయ విభాగంలో మొదటి స్థానం సైన్స్ డిక్షనరీ ఆన్లైన్ సైన్స్ గేమ్ జడ్పీహెచ్ఎస్ ఈతముక్కల, రెండవ స్థానంలో గణితం పై ఆకారాలు ఆకృతులు ఓరిగమీ ప్రదర్శన జడ్పిహెచ్ఎస్ కొత్తపట్నం, విద్యార్థుల విభాగంలో సింగిల్ విభాగంలో మొదటి స్థానం కేజీబీవీ ద్వితీయ స్థానం త్రీడి ఓలోగమీ ప్రాజెక్టర్ అల్లూరు, గ్రూప్ విభాగంలో మొదటి స్థానం డోంట్ వర్రీ బాస్ ఐ యాం హియర్ అల్లూరు ఆటోమేటిక్ ప్రొటెక్షన్ ఆఫ్ క్లాత్ జెడ్పిహెచ్ఎస్ కొత్తపట్నం, ఎంపిక చేయాలని వీరు వచ్చేనెల జనవరి 3న జరిగే జిల్లాస్థాయి వైజ్ఞాని ప్రదర్శనలో హాజరు కావాల్సి ఉంటుంది అన్నారు. న్యాయ నిర్ణేతలుగా తిరుపతయ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, శివా, 50 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సూర్య పత్రిక సకల జనుల గొంతుక : న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరణ



టంగుటూరు, మేజర్ న్యూస్: సూర్య దినపత్రిక సమాజంలోని సకల జనుల గొంతుక అని శ్రీ చైతన్య పబ్లిక్ హై స్కూల్ కరస్పాండెంట్ వి.వి, రమణ పేర్కొన్నారు. స్థానిక శ్రీ చైతన్య పబ్లిక్ హైస్కూల్ నందు మంగళవారం శ్రీ చైతన్య పబ్లిక్ హై స్కూల్ కరస్పాండెంట్ వి.వి, రమణ, ప్రధానోపాధ్యాయురాలు ఎన్. వెంకాయమ్మ, అకడమిక్ డైరెక్టర్ రాజసింహ చేతుల మీదుగా సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దినపత్రిక సమాజంలోని బడుగు, బలహీన, దళిత, పేద ప్రజల పక్షానే కాకుండా సకల జనుల హక్కులు కోసం సూర్య పత్రిక నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. సూర్య పత్రికలో వచ్చే అన్ని రకాల కథనాలు పాటకలను విశేషంగా ఆకట్టుకుంటుందని తెలిపారు. సూర్య పత్రికకు సారథ్యం వహిస్తున్న నూకారపు సూర్య ప్రకాశరావుకి, జిల్లా మేనేజర్ గొట్టిపాటి నాగేశ్వరరావుకి, సూర్య పాత్రికేయులకు అభినందనలు తెలుపుతున్నట్లు రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పబ్లిక్ హై స్కూలు ప్రధానోపాధ్యాయులు ఎన్, వెంకాయమ్మ, అకాడమిక్ డైరెక్టర్ రాజసింహ, టంగుటూరు సూర్యా ప్రతినిధి కె, సి, కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ శతాబ్ది వేడుకలు

చీరాల, మేజర్‌న్యూస్: ప్రపంచ గతిని మార్క్స్ సిద్ధాంతం మార్చిందని, శ్రమ జీవులకు న్యాయం చేయాలనుకునే ఏకైక పార్టీ భారత కమ్యునిస్టు పార్టీ అనిడాక్టర్ హైమ సుబ్బారావు అన్నారు. సోమవారం సాయంత్రం చీరాల పట్టణంలో సీపీఐ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా డాక్టర్ హైమా సుబ్బారావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో హైమా సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థి దశలో భారత కమ్యునిస్టు పార్టీ పోరాటాలలో పాల్గొన్నానని, నేటికీ మార్క్స్ సిద్ధాంతానికి కట్టుబడి వైద్యం చేస్తున్నానని అన్నారు. ప్రపంచంలోని రాజకీయ పార్టీలలో పెద్ద పార్టీ కమ్యునిస్టు పార్టీయేనని అన్నారు. పేదలకు న్యాయం చేయాలని రోజు డాక్టర్‌గా పని చేస్తున్నానని, సమాజం ముందుకు వెళ్ళాలంటే పోరాటాల ద్వారానే సాధ్యమని అన్నారు. వందేళ్ళగా కమ్యునిస్టు పార్టీ ఉందంటే ప్రజల పక్షాన నిలబడి పోరాడినందువల్లేనని అన్నారు. ప్రస్తుత రాజకీయ పార్టీలన్ని దోపిడీ పార్టీలేనని, అధికారం రాకా ముందు ఒకలాగా వచ్చాక మరోలా నేటి పార్టీలు వున్నాయని అన్నారు. కమ్యునిస్టు అభిమానిగా శ్రమజీవులకు న్యాయం జరగాలని కోరుకుంటున్నానని భారత కమ్యునిస్టు పార్టీకి నా వంతు సహకారం ఎల్లప్పుడూ వుంటుందని అన్నారు. పోరాటాల ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఎప్పటికైనా ప్రపంచ గతిని మార్చేది కమ్యూనిట్టులేనని అన్నారు.

## టిప్పర్ క్రింద పడి ద్విచక్ర వాహనదారుడు మృతి

కనిగిరి, మేజర్‌న్యూస్: గార్లపేట రహదారిలో టిప్పర్ క్రింద ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. ఎస్సై టి.శ్రీరామ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మర్రిపూడి మండలం గార్లపేటకు చెందిన గుడిపాటి రామిరెడ్డి (35) ద్విచక్ర వాహనంపై కనిగిరికి పనిమీద వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళ్తున్నాడు. గార్లపేట రహదారిలోని మెగా బేస్ క్యాంపు సమీపంలో ఏపి 39 యువి 5620 నంబరు గల టిప్పర్‌ను క్రాస్ చేసే క్రమంలో టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో రామిరెడ్డి క్రింద పడగా టైర్ తలపైకి ఎక్కడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సై శ్రీరామ్ సంఘటనా స్థలాన్ని సందర్శించారు. మృతుని కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు ఎస్సై టి.శ్రీరామ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రెస్టారెంట్‌ను ప్రారంభించిన రాష్ట్ర మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల




జరుగుమల్లి, మేజర్‌న్యూస్:మండల పరిధిలోని కే.బిట్రగుంట హైవే సమీపంలో 16వ జాతీయరహదారి పరిధిలో నూతనంగా రెస్టారెంట్ ను ఏర్పాటు చేశారు. మంగళవారం ఈ రెస్టారెంట్‌కు రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ప్రారంభించారు. పది రూపాయలకు కాయనకి పలావ్ బిర్యానీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ టిడిపి యువ నాయకుడు ఎర్ర కిరణ్, సాగునీటి సంఘ చైర్మన్ చిమ్మిరి సురేష్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో జీఈఈ మెయిన్స్, అడ్వాన్స్ మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం




ఒంగోలు, మేజర్‌న్యూస్: నారాయణ సీవో, ఒలంపియాడ్ స్కూల్ లాయర్‌పేటలో 2024 ఐఐటి, నీట్, ట్రిబుల్, మెడికల్ సీట్లు సాధించిన 2021 - 22 10వ తరగతి పూర్వ విద్యార్థుల కు అభినందన సభ ఏర్పాటు చేశారు. ప్రకాశం జిల్లా నారాయణ స్కూల్స్ ఏజీఎం నర్రావుల పెద్దిరెడ్డి, ప్రిన్సిపాల్ సయ్యద్ నాగూర్‌వలి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగూర్‌వలి మాట్లాడుతూ నారాయణ విద్యా విధానంపై స్కూల్ సీవో, మెడికల్, ఒలంపియాడ్, ఈటెక్నో కరికులం వలన ఈ ఫలితాలు ప్రతి సంవత్సరం ఒంగోలు నుంచి ఆల్ ఇండియా స్థాయి ర్యాంకులు సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నగర శాఖ టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఒంగోలు నగర విభాగం టేబుల్ క్యాలెండర్‌ను సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వరకుమార్ కోశాధికారి భాను, సహాద్యక్షులు మసూద్ అలీ, పట్టణ అధ్యక్షులు రంగారెడ్డి, కార్యదర్శి మోటా శ్రీను, ఒంగోలు తాలూకా అధ్యక్షులు సురేష్ బాబు, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా నాయకులు రామ్మోహన్‌రావు, గోపికృష్ణ, శ్రీదేవి, యేసు రత్నం, చెంచారావ్ శ్రీనివాసులు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.





# స్పా నిర్వాహకుడు మాస్టర్ ప్లాన్

**నకిలీ పోలీసులతో స్పా సెంటర్‌లో తనిఖీల డ్రామా**

**గతంలో రూ 10 లక్షలు అప్పు తీసుకున్న వ్యక్తిని పిలిచి బెదిరింపులు**

**ఫిర్యాదితో రంగంలో పోలీసులు, ముద్దాయిలు అరెస్ట్**

**మీడియాతో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ :

స్పా నిర్వాహకుడి మాస్టర్ ప్లాన్‌ను పోలీసులు చిత్తు చేశారు. అప్పు తీసుకున్న డబ్బులు అడిగినందుకు వారిని స్పా సెంటర్‌కి పిలిచి నకిలీ పోలీసులతో తనిఖీల డ్రామా ఆడి బెదిరింపులకు దిగిన యువకుడిని, నకిలీ పోలీసులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలియ జేశారు.

**ముద్దాయిలు...**

చలగర్ల సాయి శ్యాం కుమార్ (31) మంగమూరు రోడ్, ఒంగోలు, నిమ్మల విజయలక్ష్మి (33) మణికొండ, హైదరాబాద్, సందాపురం శ్రీశైలం (ఎస్‌ఐగా నటించాడు) (27) లింగం పల్లి,హైదరాబాద్, సురేష్ (సిఐగా నటించిన వ్యక్తి పరారిలో వున్నాడు )హైదరాబాద్, రాజు (కానిస్టేబుల్‌గా నటించిన వ్యక్తి పరారిలో వున్నాడు )హైదరాబాద్. అంబర్ పేట శ్రీలక్ష్మి ( డబ్ల్యుపిసిగా నటించారు.)(35) జూనియర్ ఆర్టిస్ట్, మణికొండ, హైదరాబాద్, కొక్కిరపాటి దుర్గా ప్రసాద్ (36) హైదరాబాద్, దోర్నాల వినోద్ కుమార్, (28) సంమణికొండ, హైదరాబాద్, దోర్నాల శ్రీశైలం (32) లింగం పల్లి,హైదరాబాద్ లను ముద్దాయిలుగా గుర్తించారు.

**వివరాల్లోకి వెళితే...**

శ్యామ్ కుమార్ అనే యువకుడు ప్రస్తుతం ఒంగోలులోని భాగ్య నగర్ 2 లైన్‌లో సేలున్ షాప్ పెట్టుకొని జీవిస్తూ ఉన్నాడు. ఈ క్రమంలో డబ్బులు అవసరం నేపథ్యంలో ఫిర్యాది వద్ద సుమారు 10 నెలల క్రితం 10 లక్షల రూపాయల డబ్బులు అవసరం ఉందని, 6 నెలల్లో తిరిగి ఇస్తానని, 10 లక్షలు డబ్బులు తీసుకున్నాడు. ఫిర్యాది పదే, పదే డబ్బులు తిరిగి ఇవ్వమని ఒత్తిడి చేస్తుండగా, ఎలాగైనా ఫిర్యాదుకు ఇవ్వాల్సిన డబ్బులు ఎగ్గోట్టాలని, అదేవిధంగా ఫిర్యాదిని బెదిరించి డబ్బులు గుంజాలని పథకం పన్ని, శ్యామ్ కుమార్ తనకు పరిచయం ఉన్న హైదరాబాదులో ఫ్యాషన్ డిజైనింగ్ చేస్తూ అప్పుడప్పుడు చిన్న చిన్న యుట్యూబ్ వీడియోలు విజయలక్ష్మిని సంప్రదించాడు. విషయం చెప్పి తనకు సహాయం చేయాలని, అందుకుగాను ప్రతిఫలంగా డబ్బులు చెల్లిస్తానని చెప్పగా, దానికి విజయలక్ష్మి అంగీకరించి హైదరాబాదు నుండి తన బంధువులు, స్నేహితులు పథకం ప్రకారం పథకంలో భాగంగా హైదరాబాద్ లోని కృష్ణా నగర్ నందు సినిమా షూటింగ్లకు అద్దెకు బట్టలు సప్లై చేసే వారి వద్ద నుండి నాలుగు జతల పోలీస్ యూనిఫామ్ అనగా సిఐ యూనిఫామ్ ఒక జత, ఎస్సై యూనిఫామ్ జత, కానిస్టేబుల్ యూనిఫామ్ ఒక జత, అలాగే మహిళా కానిస్టేబుల్ బట్టలు ఒక జత అద్దెకు తీసుకొని తేదీ 29.12.2024న ఉదయం ఒంగోలు నందలి ముద్దాయి శ్యాంకుమార్ రూమ్ వద్దకు చేరుకుంటారు. పథకంలో భాగంగా శ్యామ్ కుమార్ ఫిర్యాదిని సాయంత్రం నాలుగున్నరకి తన రూమ్ దగ్గరకు వస్తే ఇవ్వాల్సిన బాకీ డబ్బులు చెల్లిస్తానని చెప్పగా, అతని మాటలు నమ్మి ఫిర్యాది సాయంత్రం నాలుగున్నర గంటలకు ముద్దాయి రూమ్‌కి వస్తాడు. అయితే అదే సమయానికి అంతకుముందే శ్యామ్ కుమార్ విజయవాడ నుంచి తనకు తెలిసిన యువతని పని ఉంది రమ్మని పిలిపించగా ఆమె వచ్చి అద్దె రూమ్ లో ఉంటుంది. కాసేపు తర్వాత ఫిర్యాది వాష్ రూమ్‌కి వెళ్లి వచ్చేసరికి, పథకం ప్రకారం పోలీస్ యూనిఫామ్ నలుగురు ఒక్కసారిగా వచ్చి ఫిర్యాదిపై దాడి చేశారు. నువ్వు ఆ అమ్మాయిని రేప్ చేసినట్టుగా కేసు పెడతామని, అలాగే వారి వెంట తెచ్చిన తెల్లని పేస్ పౌడర్ ప్యాకెట్లను డ్రగ్స్ ప్యాకెట్లుగా చెప్పి, డ్రగ్స్ కేసు పెడతామని బెదిరించి, ఫిర్యాదు వద్ద ఉన్న బంగారు ఉంగరాన్ని వారిలో ఎస్‌ఐ యూనిఫాం వేసుకున్న శ్రీశైలం బలవంతంగా లాక్కుని, ఫిర్యాదుకి బట్టలూడదీసి, అదే విధంగా ఫిర్యాదికు నమ్మకం కలిగేలా ముద్దాయి శ్యామ్ కుమార్ బట్టలు కూడా తీసి వీడియోలు తీసి, తమకు కోటిన్నర డబ్బులు ఇవ్వాలని, లేకుంటే కేసులు పెట్టి జీవితాంతం జైల్లో పెడతామని, ఈ వీడియోలు మీ బంధువులకి ఫ్రెండ్స్‌కి సోషల్ మీడియాలో పెడతామని బెదిరించి డబ్బులు తెమ్మని పంపుతారు. దీంతో ఫిర్యాది భయపడుతూ ఇంటికి వెళ్లి మరుసటి దినం ఇదంతా పథకం ప్రకారం తన డబ్బులు ఎగ్గొట్టడానికి శ్యామ్ కుమార్ చేశాడని గుర్తించి తగు చర్య నిమిత్తం ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చాడు. ఎస్పీ ఆదేశాలతో ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తాలూకా సిఐ అజయ్ కుమార్, వారి సిబ్బందితో రంగంలోకి దిగి నకిలీ పోలీసుల ఆట కట్టారు. దానికి పథకం పన్నిన వారిని కూడా అరెస్టు చేశారు. బంగారు ఉంగరం, నేరానికి ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకున్నారు.

**ఎస్పీ అభినందనలు....**

ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన ఒంగోలు డిఎస్పి ఆర్ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సిఐ కె. అజయ్ కుమార్, ఎస్‌ఐ జీ. క్రిష్ట పావణి, హెచ్‌సి కె.రామకృష్ణ, గురవయ్య, జయలక్ష్మిలను ప్రత్యేకంగా అభినందించి ప్రశంస పత్రాలు అందజేశారు.

# ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా 'సూర్య' ముందడుగు

– సూర్య దినపత్రిక అద్దంకి నియోజకవర్గం క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి గొట్టిపాటి –




బల్లికురవ, మేజర్‌న్యూస్: ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా సూర్య దినపత్రిక తన వారసత్వాన్ని కొనసాగిస్తూ ముందుకు కొనసాగుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం చిలకలూరిపేటలోని ఆయన నివాసం వద్ద సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్-2025 ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని లోపాలను ప్రజలకు ప్రభుత్వం చేయాల్సిన పనులను పత్రికలో వార్తలుగా రాస్తూ సూర్య దినపత్రిక ముందుకు సాగుతుందన్నారు. అదే ఒరవడిని కొనసాగిస్తూ మిగతా పత్రికలకు ఆదర్శంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా వారి అభివృద్ధి కోసం సూర్య దినపత్రిక తన వార్తల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ పత్రిక ఉన్నత స్థానానికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సూర్య పత్రిక స్టేట్ బ్యూరో గొట్టిపాటి నాగేశ్వరరావు, అద్దంకి రిపోర్టర్ అశోక్, పంగులూరు రిపోర్టర్ హర్ష, బల్లికురవ రిపోర్టర్ నరేంద్ర, బల్లికురవ మండల టిడిపి సీనియర్ నాయకులు మల్లినీడి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.